

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి :21 సంచిక: 05 హైదరాబాద్ 2021 ఆగస్టు పేజీలు 40

Please visit : www.srimeherbaba.com వార్షిక సభ్యత్వం : రూ.100/-

## అరుదైన అవకాశం

మీ ప్రాంతాల్లో వున్న స్థానిక గ్రంథాలయ సంస్థలకు, స్వచ్ఛంద సంస్థలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, ఆధ్యాత్మిక సంస్థలు, మెహెర్‌బాబా పత్రిక సభ్యత్వం తీసుకోవడానికి తగినంత ఆర్థికస్తోమత లేనివారు ఎవరైనా వుంటే అలాంటి వారి జాబితాలో అర్హత గల కొందరికి మెహెర్‌బాబా పత్రికను ఉచితంగా అందజేయాలని ప్రతిపాదించడమైనది. మెహెర్‌బాబా నామవ్యాప్తిలో భాగంగా, మెహెర్ సాహిత్యం పలువురికి అందజేయాలన్నదే ఈ ప్రతిపాదనలోని ప్రధాన ఉద్దేశ్యం. దయచేసి ఈ విషయమై స్థానిక బాబా ప్రేమికులు దృష్టి సారించి తగిన వివరాలను, వాట్సప్ నంబరు 99595 53218 త్వరలో పంపగలరు.

## పత్రికకు వాలంటీర్ల కోసం విజ్ఞప్తి

**ప్రతి జిల్లాలో మెహెర్‌బాబా పత్రికకు వాలంటీర్లుగా పనిచేసేందుకు ఆసక్తిగల వారి నుండి తమ అంగీకారాన్ని తెలియజేయవల్సిందిగా కోరుతున్నాము. ఆసక్తిగల వారు తమ వివరాలను పత్రిక చిరునామాకు గాని లేదా వాట్సప్ నంబరు 9959553218 తెలియజేయవల్సిందిగా కోరుతున్నాము.**

## కృష్ణా జిల్లాలో మెహెర్‌బాబా

కృష్ణా జిల్లాలోని ఉయ్యూరు, పామర్రు చుట్టుప్రక్కల గల గ్రామాలలోని 60 పాఠశాల గ్రంథాలయాలకు తమ బహుమతిగా మెహెర్‌బాబా మాస పత్రికకు వార్షికసభ్యత్వం (రూ.6000/-) శ్రీ శ్రీధర్, యస్ఆర్ నగర్ పోస్టాఫీసు, హైదరాబాద్ చెల్లించారు. స్థానిక బాబా ప్రేమికులు ఆయా పాఠశాలలకు మ్యాగజైన్ సకాలంలో అందుతున్న వైనాన్ని, మాసపత్రిక వినియోగాన్ని పరిశీలించవల్సిందిగా కోరుతున్నాము. మరిన్ని వివరాలకు 9959553218 సంప్రదించగలరు.

## పుస్తక సమీక్ష

**కొత్తగా ప్రచురించిన బాబా సాహిత్య గ్రంథాలను, పుస్తక సమీక్ష కోరువారు ఆ పుస్తక రెండు ప్రతులను మెహెర్‌బాబా పత్రిక చిరునామాకు పంపగలరు.**

# బాబా సందేశం

**ప్రేమ ఆచరణలో శక్తివంతముగా ఉండి,**
**పర్యవసానంలో ప్రతివారిని ప్రభావితం చేస్తుంది.**

గౌరవ సంపాదకులు
డాక్టర్ మల్లాది కృష్ణానంద్
**99595-53218,**
**malladisukku@gmail.com**

## మనవి

**మీ వ్యాసాలు, ఇతర సమాచారం మాకు ప్రతినెల 10వ తేది లోపల పంపవలసింది. పత్రికను ప్రతినెలా 26న పోస్టు చేస్తున్నాం. 28వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

## లోపలి పేజీలలో...

1. సంపాదకీయం 5
2. శాశ్వత శాంతి ప్రధానం 6-7
3. "ప్రేమ" 8
4. 'ప్రేమ తప్ప మరేమీ ఆశించవద్దు' 9
5. బాబా ఇచ్ఛ-సతారా ప్రమాదం 10-11
6. అవతారుని సన్నిధిలో 12
7. ఆలీ రంజూ బాబాలో ఐక్యం 13
8. ఆలీ రమ్జూ - నివాళి 14-15
9. మహా పుణ్యక్షేత్రం 16-18
10. కొత్త పుస్తకం 19
11. లార్డ్ మెహెర్ 20-28
12. జగత్ నారాయణ్ 29
13. మా మాటలు 30
14. మెహెరాబాద్ సహవాస్ 30-35
15. థాంక్స్ ? 36-37
16. ప్రార్థనలు 38-39

## మనవి

**ఈ ప్రచురణలోని రచనలు, అందలి భావాలు సంబంధిత రచయితలవేనని పాఠకులు గమనించగలరు.**

Please visit : www.srimeherbaba.com

# వాట్సప్ - 99595 53218

మెహెర్‌బాబా పత్రికలో ప్రచురణార్థం మీరు పంపదల్చుకున్న సమాచారాన్ని వాట్సప్ నంబరు 99595 53218 ద్వారా పంపగలరు. మీ బంధు మిత్రులు అందరికీ బాబా సమాచారాన్ని అందజేయండి. పత్రికను ప్రతినెలా 20 తేది లోగా వాట్సప్ గ్రూప్‌లో పబ్లిష్ చేస్తున్నాం. ప్రతినెలా 25 లేదా 26 తేదీలలో పోస్టు చేస్తున్నాం. పత్రిక మీకు ప్రతినెలా 30వ తేదీలోగా బట్వాడా అవుతుంది.

## నాకు నచ్చిన శీర్షిక

సీనియర్, సూపర్ సీనియర్ సిటిజెన్స్...తమకు నచ్చిన అవతారుని ప్రేమ సందేశంతో కూడిన ఏదేని శీర్షికను మెహెర్‌బాబా పత్రికలో ప్రచురణార్థం పంపవల్సిందిగా కోరుతున్నాము. ఇందుకోసం మీరేమి ప్రత్యేకంగా కలంపట్టి రాయనవసరం లేదు. ఫోటో కాపీలు గట్రా తీయవల్సిన పనిలేదు. మీరు ఎంచుకున్న అంశాన్ని ఇంగ్లీషులో వుంటే దాన్ని తెలుగులో తర్జుమా కూడా చేయెద్దు. మీరు చేయవల్సిందల్లా....మీకు బాగా నచ్చిన, మీ మనస్సుని ఆకర్షించిన, మీరు చదివిన కథాంశాన్ని కేవలం ఫోటో తీసి మాకు వాట్సప్‌లో పంపండి. లార్డ్ మెహెర్ లాంటి గ్రంధాల్లో వున్న అంశాన్ని కూడా కేవలం ఫోటో తీసి వాట్సప్‌లో మాకు అందేలా పంపండి. వీలువెంబడి ప్రచురించి, మీతోపాటు మెహెర్‌బాబా పత్రిక పాఠకులందరితో మీకు నచ్చిన అంశాన్ని పాలుపంచుకుందాం!! ఇదే మా ఆశయం. **మా వాట్సప్ నంబర్ 995 955 3218. ఒక గమనిక: ఇప్పటికే మెహెర్‌బాబా పత్రికలలో ప్రచురించిన శీర్షికలు కాకుండా అమూల్యమైన అరుదైన అంశాలను పంపుటకు ప్రాధాన్యత ఇవ్వవల్సిందిగా కోరుతున్నాం.**

## మెహెర్‌బాబా పత్రిక కోసం

**మెహెర్‌బాబా పత్రిక నిర్వహణ ఖర్చుల కోసం**

1). శ్రీమతి పి. ఝాన్సీలక్ష్మి, జీడిమెట్ల, హైదరాబాద్, రూ.5000/-
2). డాక్టర్ జయసూర్య, హైదరాబాద్, రూ.1000/-
3). శ్రీ యం. జె. మోహన్‌రావ్, శ్రీమతి కమలమ్మ, బండ్లగూడ, రూ.1000/-
4). **శ్రీ చెంగల్వ సత్యనారాయణ మూర్తి, రాజమండ్రి. రూ. 1000/-**

**విరాళంగా పంపారు. వీరందరికి మెహెర్‌బాబా పత్రిక పక్షాన ధన్యవాదములు. జైబాబా.**

**సంపాదకీయం**

# నీవే తల్లి - తండ్రివి!!



“నేను మీ తండ్రిని. మీ తల్లిని కూడా నేనే. నేను భగవంతుడి కుమారుడిని. నాలోనే మీ తల్లి-తండ్రి ఇద్దరూ వున్నారని బాబా పలుమార్లు తన సందేశంలో ప్రవచించారు. భగవంతుడు ఒక్కడే. అతనిలోనే తల్లి-తండ్రి ఇద్దరూ వున్నారు. భగవంతుడు అందరిలో, అన్నింటా వున్నాడు. వీటన్నింటికి ఆవల కూడా దేవుడు వున్నాడు. భగవంతునికి ఆవల వున్న భగవంతుడు, భగవంతుడుగానే కాకుండా ఏకకాలంలో తల్లి, తండ్రిగా వున్నాడని, బాబా చాలా స్పష్టంగా చెప్పారు. ప్రాపంచికంగా వున్న తల్లితండ్రుల గురించి మాట్లాడుకుందాం అంటూ బాబా ఇలా అన్నారు. ఒక దంపతులకి ఏడుగురు సంతానం వుందనుకుందాం. వారిలో ఆరుగురు కొడుకులు చురుకైనవారు, ఆరోగ్యవంతులు.ఏడవవాడు, కడపటివాడు అరోగ్యం సరిగ్గాలేక, మందమతి, దివ్యాంగుడు అయితే, తండ్రి తన ఆరుగురు తెలివైన కొడుకుల్ని అమితంగా ప్రేమిస్తాడు కాని, దివ్యాంగుడిపై ఆతనికి తల్లికి వున్నంత ప్రేమ వుండదు. ఆదే తల్లికి తన ఏడవ కుమారుడిపైనే తన దృష్టంతా కేంద్రీకరిస్తుంది. మిగిలిన ఆరుగురికంటే, వికలాంగుడైన ఏడవవాడినే ఆమె అమితంగా ప్రేమిస్తుంది. ఇది లోక సహజం. భగవంతునిలో తల్లి తండ్రి ఇద్దరూ వున్నారు. భగవంతునికి ఆవలవున్న దేవుని కుమారుడే అవతారుడు. ప్రతియుగంలోనూ అవతారుడు పురుషుడిగానే జన్మిస్తాడని, ఈ విషయాన్ని గుర్తుంచుకో మన్నారు మెహెర్‌బాబా. ఇప్పటివరకూ భగవంతునికి ఆవల వున్న దేవుడు, తల్లిగా పాత్ర పోషించిన సందర్భం లేదు. ఇదే సమయంలో ఈ అవతారకాలంలో నేను ఈ రూపంలో శారీరకంగా వికలాంగుడిని. 1952లో అమెరికాలో జరిగిన ఘోర కారు ప్రమాదంలో నా ఎడమ భాగం తల నుండి పాదం వరకూ తీవ్రగాయాలు అయ్యాయి. తిరిగి 1956లో సతారాలో జరిగిన కారు ప్రమాదంలో నా శరీరంలోని కుడి భాగం మొత్తానికి గాయాలయ్యాయి. నేను కల్లాకపటం ఎరుగని భోళావాడిని. ఆ విధంగా నా దేవుని తల్లికి నేను ప్రియమైన కుమారుడిని. చివరిగా నేను చెప్పేదేమంటే, ఈ అవతారకాలంలో నేను తల్లిగా, తండ్రిగా, ఈ రెండు పాత్రలు నాలో నిమిడివున్నాయని బాబా తన సందేశంలో పేర్కొన్నారు. సి.బి. పర్ధమ్ రాసిన **“ది గాడ్ -మాన్”** గ్రంథంలో పే.314లో బాబావారిచ్చిన సందేశాన్ని ఉటంకించారు.

***

**ఇది బాబా ప్రేమికులందరికి అనుభవపూర్వకమే. మెహెరే తల్లి, తండ్రి, సఖుడు, ప్రియతముడంటూ ఎలుగెత్తి కీర్తిస్తున్న ప్రేమికులందరూ ధన్యచరితులే!!**

:: ::

## అరుదైన వాస్తవ సంఘటన

# శాశ్వత శాంతి ప్రధానం

### (శ్రీ అక్బర్ కృష్ణ)



తమిళనాడులోని ప్రస్తుత చెన్నై పట్టణాన్ని మెహెర్‌బాబా 1947 ఏప్రిల్ 2 నుండి 5 వరకూ పర్యటించారు. బాబాతోపాటు 16 మంది మండలి సభ్యులు కూడా మద్రాసు పర్యటనలో పాల్గొన్నారు. మద్రాసులోని బ్రాహ్మణ వీధి,సైదాపేటలో వున్న బాబా ప్రేమికుడు జస్టిస్ సంపత్ అయ్యంగార్ ఇంట్లో బాబా బస చేశారు. ఆయన ఇంటి ముందర పెద్ద షామియానా అవతారుని దర్శన కార్యక్రమ నిర్వహణ కోసం ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 3న బాబా బహిరంగ దర్శనం ఇచ్చారు. బాబావారి పర్యటనలో రమారమిన 15 వేల మంది తమిళులు అవతారుడిని దర్శించుకున్నారని సమాచార భోగట్టా. ఈ సందర్భంలో జరిగిన ఆసక్తికర, ఆరుదైన సంఘటనొకటి ఇలా వుంది. దయచేసి పరిశీలించండి!!.

## 1947 ఏప్రిల్ 3.

మాద్రాసులో జస్టిస్ సంపత్ అయ్యంగార్ ఇంటి ముందర ఏర్పాటు చేసిన వేదికపై నుండి వేలాదిమందికి బాబా దర్శనం యిచ్చారు. ఆ రోజు సాయంత్రం సమయంలో, ఒక వ్యక్తి బాబాను దర్శించుకుని తిరిగి తన మానాన వెళ్ళిపోతున్నాడు. బాబా ఆతడిని వెనక్కి పిలిచారు. **"నీవు నాకు బాగా తెలుసు" (ఐ నో యూ)** అన్నారు. ఓ అలాగా!! అని చెప్పి ఆతను వెనుతిరిగాడు. ఆనాడు బాబా ప్రక్కనే వున్న అనేకమంది స్థానికులకు ఆతనెవరో తెలియదు. వారందరూ ఆతగాడు ఎవరబ్బా? అని ఒకరినొకరు ప్రశ్నించుకున్నారు. ఆ మర్నాడు బాబా కొంతమంది మండలితో మద్రాసు పట్టణ సందర్శనకై కారులో బయల్దేరారు. స్థానిక ప్రేమికులందర్నీ

ఆశ్చర్యపరచేలా, తానెక్కడికి వెళ్ళాలో బాబానే స్వయంగా డ్రైవరుకి సూచిస్తూ, కొన్ని క్షణాల తర్వాత ఒక బిల్డింగు ముందర కారు ఆపించారు. బాబా కారు దిగి ఆ బిల్డింగులోని రెండవ అంతస్తు వరకూ ఎక్కి , ఓ గది తలుపు తట్టారు. గదిలోపల నుండి ఎలాంటి చప్పుడూ లేదు. గది తలువూలూ ఎంతసేపటికీ తెరవలేదు. దాంతో, తన మండలివారితో బలవంతంగా తలుపు తెరిపించి బాబా లోపలికి వెళ్ళారు. అక్కడ గతరోజు రాత్రి బాబా ప్రత్యేకంగా మాట్లాడిన **“ఐ నో యూ”** అని చెప్పిన వ్యక్తి, దేవుని చిత్రపటాల ముందు భగవత్ ప్రార్థనలో వున్నాడు. అది అతని ప్రార్థనామందిరం. గోడలకు రాముడు, కృష్ణుడు ఇతర దేవతామూర్తుల చిత్రపటాలు ఉన్నాయి. ఆ గదిలో ప్రక్కగా ఒకేఒక్క కుర్చీ ఉంది. బాబా తిన్నగా వెళ్ళి ఆ కుర్చీలో కూర్చున్నారు. ఆ వ్యక్తి కన్నీటిపర్యంతమయ్యాడు. వెక్కిళ్ళతో ఏడుస్తూ, బాబావారి పాదాలను తన కన్నీటితో చుంబించాడు. ఇదంతా బాబాతో వున్న మండలివారందరూ ఆశ్చర్యంతో గమనిస్తున్నారు. కొంతసేపటి తర్వాత తనను తమాయించుకున్న ఆ వ్యక్తి, తన గురించి బాబాతో ఇలా చెప్పాడు. “ఈ అవతార కాలంలో భగవంతుడు మానవావతారంలో అవతరించి వుంటే, ఆయన తప్పక వచ్చి, తన గదిలో వున్న ఈ కుర్చీలో కూర్చుంటాడని” నేను గట్టిగా నమ్మాను. ఐతే ఇంతవరకూ మెహెర్‌బాబా తప్పించి మరొకరు ఎవరూ ఈ కుర్చీలో కూర్చోలేదు. నాకిప్పుడు తెలిసింది – మెహెర్‌బాబా ఎవరు? అనే సంగతి నాకిప్పుడు తెలిసిందని, వినయంగా తన రెండు చేతులూ జోడించి, వినమ్రంగా శిరస్సువంచి పాదాభివందనం చేశాడు. ఆతనికేసి బాబా ప్రేమగా చూసి,

“నీకేం కావాలి, ఏదైనా కోరుకో” అన్నారు.

నాకు శాంతి కావాలి. శాశ్వత ప్రశాంతతను ప్రసాదించమని బాబాని వేడుకున్నాడు.

“శాంతి” కాకుండా, మరేదైనా కోరుకో అన్నారు బాబా.

“శాంతి” కావాలి బాబా. మరేమీ అక్కర్లేదన్నట్లు,

మరోమారు శాంతిని కోరుకున్నాడా వ్యక్తి.

శాంతిని కోరుకోవద్దని బాబా హెచ్చరించారు.

ఆతడు బాబా పాదాలపై ప్రణమిల్లి, ‘శాంతి’ కావాలని విలపించాడు.

బాబా ఆతని తలపై చేతిని వుంచారు. శాంతిని ప్రసాదిస్తున్నానన్నారు.

ఆతని ఆత్మకు శాంతి లభించింది. బాబా నామస్మరణతో ధన్యుడయ్యాడు.

ఊహించని ఈ సంఘటనలో అవతారుని సర్వజ్ఞతను గమనిస్తున్న మండలివారు అచేతనంగా చూస్తుండి పోయారు.

**సేకరణ – లార్డ్ మెహెర్ పేజి. 2262, 2263.**

***

# అత్యంత మధురమైన పదం "ప్రేమ"

1947 ఏప్రిల్ 5, శనివారం. ఆ రోజున బాబా తన మూడ్రోజుల మద్రాసు పర్యటన ముగించుకుని మెహెరాబాద్‌కు ప్రయాణమయ్యారు. అంతకంటే కొన్ని నిముషాల ముందు, జస్టిస్ సంపత్ అయ్యంగార్ గారి ఇంటి ఎదుట వున్న "మెహెర్ భవన్"లో ఒక రావి మొక్కను నాటారు. రాబోయే రోజుల్లో ఈ మొక్క పెద్ద వృక్షమౌతుంది. నా ప్రేమికులందరికీ ఈ చెట్టు నీడన నా చల్లని ప్రేమ లభిస్తుందని ఆశీర్వదించారు బాబా. ఈ సందర్భంగా, బాబా తన వీడ్కోలు సందేశంగా ప్రపంచంలోనే అత్యంత మధురమైన పదం "ప్రేమ" అని ఇలా అన్నారు. బాబావారి సందేశం ఇలా వుంది. **"ప్రేమ** అత్యంత శక్తివంతమైంది. ఇదొక అంటువ్యాధిలాగా, ప్రేమ అత్యంత వేగంగా తన ప్రభావాన్ని చూపిస్తుందని, మీకందరకూ తెలుసు. "ప్రేమ వల్ల ప్రేమ జనిస్తుందన్నది" ఆర్యోక్తి. ఇది ఆధ్యాత్మికంగా భగవన్నామస్మరణలో వుండేవారికి ఈ ప్రాచీన నానుడిలోని మధురిమ అర్థమవుతుంది. కాని, సాధారణ మత ప్రచారకులు లేదా ధర్మపదాలు వల్లెవేసేవారు ఈ పదకోశాన్ని తప్పుగా అర్థం చేసుకుంటారు. నేటి ప్రపంచంలో, ముఖ్యంగా భారతదేశంలో "ప్రేమ" అనే పవిత్ర పదంపై పెద్దఎత్తున మాట్లాడ్డం ఒక ఫ్యాషనగా మారింది. ప్రేమావతారుడు "ప్రేమ" పదాన్ని ఉచ్చరించినపుడు దాని అర్థం మరెంతో పవిత్రమౌతుంది. ఆధ్యాత్మికంగా ఆ పదం ఎంతో శక్తివంతమౌతుంది. ప్రేమించేవానికి అనేక బాధలు, కష్టాలు ఎదురౌతాయి. కాని ఎదుటి వారిని ఆనందపరచడమే నిజమైన ప్రేమ. ప్రేమించేవానికి, బాధ వుంటుంది. వారికి ఏ విధమైన ద్వేషం వుండదు. ప్రేమను స్వీకరించేవానికి ఎటువంటి బాధ్యత లేని దీవెన అవుతుంది. మద్రాసు పట్టణాన్ని విడిచి పూణే వెడుతున్నారు కదా, అందుకని బాబా ఇలా అంటున్నారు. నేనెప్పుడూ మీతోనే ఉన్నాను. మీరు నాతో ఉన్న ఈ మూడు రోజులూ నేనెంతో ఆనందంగా వున్నాను. నేనిప్పుడు మిమ్మల్ని విడిచి వెళ్తున్నాను. కాని, నేను మీ నుండి దూరంగా వెళ్లిపోయానని అనుకోకండి. ఎల్లప్పుడూ నన్ను అంటిపెట్టుకుని ఉండడమే మీ బాధ్యత అని గుర్తించండి. నా విషయానికి వస్తే, **"నేను – నా ప్రేమ"** మిమ్మల్ని ఎన్నడూ వదిలిపెట్టదు. మీకు ఆ అనుభూతి ప్రతిరోజూ లభించుగాక. మీ అందరికీ నా ఆశీస్సులు" అని ప్రేమావతారుడైన మెహెర్‌బాబా తన సందేశం ఇచ్చారు. ఆ పిదప, బాబా, మండలి బృందం మద్రాసు నుండి రైల్లో పూణేకు బయల్దేరారు.

***

# 'ప్రేమ తప్ప మరేమీ ఆశించవద్దు'

**-మెహెర్‌బాబా**



నేను మీ మధ్యకు వచ్చింది మీ పాదాభివందనాలు, మీరిచ్చే ఆరతులు, పూజలు అందుకోవడానికి కాదు. ఇవన్నీ సాధుసజ్జనులు, యోగులు, వలీలవంటి వారికి బాగుంటుంది. మీ నుండి ఇంతకంటే అధికమైనది నేను కోరుకుంటున్నాను. మీ ప్రేమను పొందాలని, నా ప్రేమను మీకందించాలని నేను ఆకాంక్షిస్తున్నాను. నా దివ్య ప్రేమను మీకు అందించాలని, తద్వారా మీరు దేవుడిని మరింత అధికంగా ప్రేమించి, మానవ జీవిత లక్ష్యమైన ఆ భగవదైక్యం సాధించాలనే, నేను భువి నుండి మీ స్థాయికి దిగి వచ్చాను. భగవంతుడిని ప్రేమించండి. అది తప్పించితే మిగిలినదంతా మిధ్య. మీరు నా నుండి నా ప్రేమ తప్ప మరేమీ ఆశించవద్దు.



శ్రీమతి తాడేపల్లి సీతమ్మ గారి జ్ఞాపకార్థం బందరు కేంద్రం తరపున మెహెరాబాద్‌లో పనిచేస్తున్న బాబా ప్రేమికులకు ప్రేమప్రసాద వితరణ ఇటీవల ఆగస్టు మొదటివారంలో చేసినట్లు శ్రీ మెహెర్ బుజ్జి తెలిపారు. ట్రస్టు చైర్మన్ శ్రీధర్ కేల్కర్, ట్రస్టీలు శ్రీ రమేష్ జంగ్లే, శ్రీ యస్ వి ప్రసాదరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాకు నచ్చిన శీర్షిక

# బాబా ఇచ్ఛ - సతారా ప్రమాదం

**(శ్రీ నోరి హనుమంతరావు, కోఠి సెంటర్)**

1957 నవంబరు నెలలో జరిగిన సంఘటన ఇది. 1956 డిశెంబరు 2న మహారాష్ట్రలోని సతారాలో మెహెర్‌బాబా ప్రయాణిస్తున్న కారుకు ప్రమాదం జరిగిందన్న సంగతి పాఠకులకు తెలుసు. బాబా ప్రేమికుడైన డాక్టర్ హారి కెన్‌మోర్, న్యూయార్క్, మెహెరాజాద్‌లో బాబాకు తన విశేష వైద్య సేవలు అందించాడు. డాక్టర్ హారి కెన్‌మోర్ బాబా ప్రేమ - సేవలో తరించిన వైనాన్ని 2021 జూన్ - జూలై సంచికలలో వివరంగా తెలుసుకున్నాం. కాగా, తన ఇచ్ఛ ప్రకారమే సతరాలో కారు ప్రమాదం జరిగింది. ఇందుకు ఎవరూ బాధ్యులుకారు అని ఎంతో సున్నితంగా బాబా వివరించారు. ఆనాటి ఈ వాస్తవ సంఘటన అనేక అంశాలను మనకు తెలియజేస్తుంది. దయచేసి పరిశీలించండి.

***

**డాక్టర్ హారి ఒకరోజున** బాబాకు ట్రీట్‌మెంట్ ఇచ్చే సమయంలో బాబా ధరించిన తెల్లని సాద్రాకు ఒకచోట చిన్న చిరుగు కనపడుతుంది ఈ చిరిగిన సాద్రాని చూసి తానేమి ఆశ్చర్యపోవడం లేదు బాబా అన్నాడు డాక్టర్ హారి. ఎందుకంటే, నా మాదిరి ఎందరో నీ కొంగును గట్టిగా పట్టుకుని వ్రేలాడుతున్నారు కదా. అందుకని బాబా సాద్రాకు ఈ చిన్నపాటి చిరుగులు సర్వసాధారణమే అన్నాడు డాక్టర్ హారి నువ్వుతూ. అదే సమయంలో మరో విశేషం జరిగింది. అదేమంటే, హారి కెన్‌మోర్ ఎంతో శ్రద్ధగా ట్రీట్‌మెంట్ ఇస్తున్నా, దానివల్ల బాబాకు ఉపశమనం కలిగినట్లు లేదు. డాక్టర్ హారికి కిరోప్రాక్టర్‌గా అమెరికాలోని న్యూయార్క్‌లో గొప్ప పేరు ప్రఖ్యాతులున్నాయి. తుంటి ఎముక, పెల్విక్, స్పైనల్ కార్డ్ ఎముకలను సరిదిద్దే విషయంలో డాక్టర్ హారికి విశేష అనుభవం వుంది. అలాంటి డాక్టర్ హారి ఒకరోజున దిగాలుగా బాధతో వుండటం గమనించిన బాబా, ఏమయ్యింది ఈవేళ? అని అడిగారు. సర్వజ్ఞుడైన బాబాకు తెలియనిదేముంటుంది కనుక. శ్రీకృష్ణుడి భక్తుడైన నామదేవ్ గురించి ప్రస్తావిస్తూ, నామ్ దేవ్ భక్తితో ప్రార్థిస్తే, శిలలో వున్న విఠల్ కూడా ప్రత్యక్షమై ఆతను ఇచ్చిన ప్రసాదాన్ని తన చేతులతో తీసుకుని ఆరగించాడు, కానీ, నా దురదృష్టమేమోకాని, నేను ఎంతో ప్రేమతో, భక్తితో నీకు ట్రీట్‌మెంటు ఇస్తున్నా, హృదయం నుండి ఆర్తితో ప్రతిరోజూ నిన్ను ప్రార్థిస్తున్నా, నా వైద్య సేవలు నీకు

తగిన ఉపశమనం కలిగించలేకపోతున్నాయి. దీంతో, “నీ ఎడల నాకు నిజమైన ప్రేమ లేదా” అనే ఆలోచనలో పడ్డానని జవాబిచ్చాడు డాక్టర్ హారి. శిలా విగ్రహంలో వున్న విఠల్‌కు ప్రత్యేకంగా ఆయనకంటూ “ఇచ్ఛ” ఏమీ లేదు. కానీ, నా విషయంలో మానవరూపధారిగా వచ్చిన దేవునిగా “నా ఇచ్ఛ ప్రకారమే అంతా జరుగుతోంది. ఈ బాధను స్వయంగా నా ఇచ్ఛ ప్రకారం స్వీకరించి నేను అనుభవిస్తున్నాను. ఇది సమస్త మానవాళి శ్రేయస్సు కోసం నేను ఈ బాధలు అనుభవిస్తున్నానని బాబా క్లుప్తంగా చెప్పారు. ఎప్పుడైతే నా లక్ష్యం సాధిస్తానో, అప్పుడు ఈ నొప్పి ఆటోమేటిక్‌గా తగ్గిపోతుంది. “నాకు వైద్య సేవలు చేసే అవకాశం నేను నీకిచ్చాను. నీవు చాలా చక్కగా, హృదయపూర్తిగా నీ సేవలు నిర్వర్తిస్తున్నావ్. అందుకు నా అభినందనలు. నీ ప్రార్థనలకు నేనిచ్చే కితాబు ఇది అన్నారు బాబా. ఇదే విషయమై బాధపడుతున్న మరో వ్యక్తి ఏరుచ్. సతారాలో బాబాకు కారు ప్రమాదం తన వల్లనే జరిగిందని ఏరుచ్ పశ్చాత్తాపడుతుంటాడు. ఇది గమనించిన బాబా, ఓ రోజున ఏరుచ్‌ని పిలిచి అడిగితే, నీకు అన్నీ తెలుసు కదా బాబా అని జవాబిచ్చాడు. బాధపడకు. నేను త్వరలోనే చక్కగా నడుస్తాను. ఇదంతా తాత్కాలికం అన్నారు. బాబా అలా హామీ ఇచ్చినా, బాబా కాలి నొప్పితో బాధపడటం చూసినప్పుడల్లా, ఏరుచ్ తన అజాగ్రత్త వల్లనే బాబా కాలికి ఫ్రాక్చరయ్యిందని బాధపడేవాడు. ఏరుచ్ సంశయాన్ని సరిదిద్దేలా తాను అనుభవిస్తున్న బాధకు నీవెలా కారణమవుతావ్? నీవెవరు? అని ఏరుచ్‌ని బాబా ప్రశ్నించారు. ఆ రోజున కారు నడిపింది నేనే కదా, అన్నాడు ఏరుచ్. కాబట్టి, నేను అలా అనుకోవడంలో తప్పులేదన్నాడు. మీఅందరికి నేను ముందుగానే హెచ్చరించాను. నాకు వ్యక్తిగతంగా పెద్ద ప్రమాదం పొంచివుందని ముందుగానే హెచ్చరించాను. ఈ ఆక్సిడెంట్ జరిగి తీరాలి. అందుకే జరిగింది. ఇది నా ఇచ్ఛ ప్రకారం జరిగింది. కాబట్టి మీరెవరూ దీనికి కారకులు కాదు. బాధపడొద్దని బాబా వారించారు. మరో సందర్భంలో 1958 ఫిబ్రవరిలో మెహెరాబాద్‌లో నిర్వహించనున్న సహవాస్‌కు ముందు బాబా ఇలా అన్నారు. “రోజు రోజుకు నేను అనుభవించే బాధలు అధికమవుతున్నాయి. నా ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తోంది. ఐనప్పటికీ నా భౌతిక దేహం ఈ భారాన్నంతటినీ భరిస్తోంది. ఏదిఎలాగున్నా, మానవాళిపట్ల నాకున్న ప్రేమ, కరుణ వల్ల ఈ బాధలన్నింటిని నాకు నేనుగా విధించుకుని అనుభవిస్తున్నాను. ఇది నా ప్రేమికులుగా మీరందరూ అర్థం చేసుకోవాలి. అంతేకాదు, తన తుంటికి జరిగిన ఫ్రాక్చర్‌కు ఎవరెటువంటి ట్రీట్‌మెంట్ ఇచ్చినా తాను తీసుకోబోనని ప్రకటించారు. వైద్యులెవరూ ఈ బాధకు ఉపశమనం కలిగించలేరని స్పష్టం చేశారు. నేను ఈ భూమిపై అవతరించింది మీ అందరికి నా సహవాస్ ఇవ్వడం కోసమేనని గుర్తుంచుకోండన్నారు బాబా. **లార్డ్ మెహెర్ వాల్యూం 7. పేజి 3756, 3857**



భారత స్వాతంత్ర్య అమృతోత్సవాలు

# అవతారుని సన్నిధిలో

**1947 ఆగస్టు 10 నుండి 14 వరకూ**

1947 ఆగస్టు 10 నుండి మస్తుల అన్వేషణలో భాగంగా ఐదు రోజుల పర్యటనకై బాబా పూణే నుండి కారులో బయల్దేరారు. బాబాతోపాటు ఏరుచ్, జాల్‌భాయ్, ఆదీ సీనియర్‌లు వున్నారు. ఈ పర్యటనలో సంగమ్‌నేర్, కోపర్‌గాం, ఔరంగాబాద్, జాల్నా మీదుగా ఆగస్టు 13న హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఆ పిదప ఆగస్టు 14న తిరుగు ప్రయాణమై షోలాపూర్, మీదుగా పూణే చేరుకున్నారు. ఈ ఐదు రోజుల పర్యటనలో బాబా ఉదయం 6 గంటలకు కేవలం కప్పు టీ తీసుకున్నారు. ఆ తర్వాత సాయంత్రం 6 దాకా కనీసం మంచినీళ్ళు కూడా ముట్టలేదు. కఠిన ఉపవాసం వున్నారు. భారతదేశ దాశ్య శృంఖలాల నుండి విముక్తి, భారత్ –పాకిస్తాన్‌లుగా దేశ విభజన జరుగుబోతున్న రోజులవి. ఆగస్టు 11న బాబా తన ప్రేమికులందరికీ ఒక సందేశం ఇచ్చారు. “తన ప్రేమికులు ఎవరు ఏ దేశంలో వుండదల్చారో వారందరూ అక్కడే సంతోషంగా వుండండి. ఎవరు ఏ దేశంలో వుండదల్చితే అక్కడ ఆ దేశ బాధ్యత గల పౌరులుగా మెలగండని” బాబా సూచించారు. బాబావారి ఈ సందేశాన్ని కరపత్రాలుగా ప్రింట్ చేయించి అందరికీ పంపిణీ చేయమన్నారు. ఆ మర్నాడు ఆగస్టు 12న సుమారు 425 కిమి ప్రయాణించి అర్ధరాత్రికి జహీరాబాద్ చేరుకున్నారు. ఆ రాత్రి స్థానిక డాక్ బంగళాలో బస చేశారు. అంత సుదూర ప్రయాణం చేసినా బాబా కంటిపై కునుకులేక బాధపడ్డారు. ఆగస్టు 13న బాబా హైదరాబాద్‌కు చేరుకున్నారు. భాగ్యనగరంలో ఏడుగురు మస్తులతో సాంగత్యం చేశారు. ఇది హైదరాబాద్ నిజాం రాజ్య చరిత్రలో అత్యంత ప్రధానమైన సమయం. హైదరాబాద్‌సంస్థానం ఇటు భారతదేశంలో కాని అటు పాకిస్థాన్‌లో విలీనం కాకుండా స్వతంత్ర ప్రతిపత్తిగల రాజ్యంగా వుండాలని ప్రయత్నిస్తోంది. బాబా మస్తుల కోసం ఈ పర్యటన చేపట్టారని లార్డ్ మెహెర్‌లో పేర్కొన్నప్పటికీ, హైదరాబాద్ రాజ్య భవిష్యత్తు నిర్ణయ దిశగా అవతారుడు ఐదు రోజుల పర్యటన చేపట్టారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆగస్టు 14 రాత్రి కూడా బాబా అవిశ్రాంతంగా వున్నారు. ఆ పిదప, షోలాపూర్ మీదుగా పూణే చేరుకున్నారు. ఆగస్టు 15న భారత స్వాతంత్ర్య దినోత్సవంనాడు పూణేలోని బింద్రా హౌస్‌పై పాపాజెస్సావాలని, బాబావారి ఇంటిపైన బెహ్రాంజీని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయమని బాబా ఆదేశించారు. భారత స్వాతంత్ర్య వేడుకల్ని జరుపుకోవల్సిన శుభ తరుణమని తన ప్రేమికులందరికీ బాబా పిలుపు ఇచ్చారు.

**ఇది బాబా సన్నిధిలో 75 సంవత్సరాల క్రితం జరిగిన యదార్థ సంఘటన.**

# ఆలీ రంజూ బాబాలో ఐక్యం



బాబా ట్రస్టు సభ్యుడైన శ్రీ ఆలీ రంజూ (91) బాబా నామస్మరణలో 2021 జూలై 31న బాబాలో ఐక్యమయినట్లు చైర్మన్, అవతార్ మెహెర్‌బాబా ట్రస్టు ఒక ప్రకటనలో తెలిపారు. తొలితరం బాబా మండలి సభ్యుడైన రంజూ అబ్దుల్లా కుమారుడు ఆలీ రంజూ. ఈయన్ని 1967లో ట్రస్టు సభ్యునిగా బాబా స్వయంగా నియమించారు. ఆయన జీవించినంత వరకూ ట్రస్టు సభ్యుడిగా కొనసాగుతాడని బాబా ఆదేశించారు. బాబా నియమించిన ట్రస్టు సభ్యులలో చిట్టచివరివాడు ఆలీ రంజూ. మెహెరాబాద్‌లో పురుష మండలి సమాధుల సరసన సమాధికి అవకాశం లభించిన చిట్టచివరి వ్యక్తి కూడా శ్రీ ఆలీ రంజూ.

## పాలకొండ

శ్రీ ఆలీ రంజూ మరణించారన్న వార్త తెలియగానే, పాలకొండ బాబా ప్రేమికులు 2021 ఆగస్టు 1న సాయంత్రం 6.30 నుండి 8 వరకూ స్థానిక బాబా కేంద్రంలో ప్రత్యేక సత్సంగ్ కార్యక్రమం నిర్వహించినట్లు కేంద్ర అధ్యక్షుడు శ్రీ మృత్యుంజయరావు, కార్యదర్శి శ్రీ మన్మధరావు ఒక ప్రకటనలో తెలిపారు. బాబాతో శ్రీ ఆలీ రంజూకి వున్న అనుబంధాన్ని శ్రీ గొర్లె కృష్ణం నాయుడు తెలియజేశారని ఆయన అన్నారు. అనంతరం కొన్ని క్షణాలు మౌనం పాటించి, బాబా చిత్రపటానికి ప్రార్థనలు, ఆరతి ఇచ్చినట్లు తెలిపారు.



## శ్రీమతి యర్రంశెట్టి పద్మావతి

శ్రీమతి యర్రంశెట్టి పద్మావతి (84) ఏలూరు 2021 ఆగస్టు 4న బాబాలో ఐక్యమైనట్లు తెలిపారు. ఈమె యర్రంశెట్టి రంగారావు గారి రెండవ కుమారుని భార్య. శ్రీమతి పద్మావతి బాబా భజన గీతాలను చక్కగా ఆలాపించేపించేవారని, బాబా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారని, ఆమె ఆత్మకు శాంతి చేకూరేలా అవతారుడిని ప్రార్థిస్తూ సత్సంగ్ నిర్వహించామని కేంద్ర కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

నివాళి

# ఆలీ రమ్జూ

(మల్లాది రామారావ్, మెహెరాబాద్)

మెహెరాకాశంలో మెరిసే తార రమ్జు అబ్దుల్లా. ఆయన పెద్ద కొడుకు ఆలీ రమ్జూ అబ్దుల్లా. స్ఫురద్రూపి. ఆరు అడుగుల పొడవు. సౌమ్యమూర్తి.
పుణే నివాసి. మొన్నీమధ్య బాబాలో కలిశారు దిగువ మెహెరాబాద్‌లో పురుష మండలి సమాధుల మధ్య వెలిశారు. మెహెరీశుడే స్వయంగా వీరిని ట్రస్ట్ సభ్యునిగా నియమించారు. అదీ 1967లో. తండ్రి రమ్జూ మరణానంతరం ఏర్పడ్డ ఖాళీకి కొడుకుని సెలక్ట్ చేయడం విశేషం. ట్రస్టుకి రూపకల్పన చేసి, రిజస్టర్ చేయించి నిలబెట్టిన ఘనకీర్తి రమ్జూ అబ్దుల్లాది. ఈయన పుణ్యమా అని మనకి ప్రేమాశ్రమం విశేషాలు తెలుస్తున్నాయి. **రుద్ధ కంఠములు – రుధిర హృదయములు** అన్న శీర్షికన రమ్జూ ఆనాటి విశేషాలని మనకందించారు.
మంజిల్ – ఇ – మీమ్ రోజుల నుంచి బాబాని అంటి పెట్టుకొని వున్న అదృష్టవంతుడు రమ్జూ. అందువల్లనే ఆలీ కూడా బాబావారి కొంగుపట్టుకొని ప్రభు కనుసన్నల్లో పెరిగాడు. ఆనాటి మండలి ప్రముఖుల్లో ఘనీ మున్సిఫ్ వొకరు. ఆయన, రమ్జూ మంచి మిత్రులు కావటంతో, ఘనీ దగ్గరే ఎక్కువగా వుండేవాడు ఆలీ. ఆ అభిమానం, రెండు కుటుంబాలని దగ్గర చేసింది. ఘనీ కూతుర్ని ఆలీ వివాహం చేసుకొన్నాడు. ఆ వివాహపు పెద్ద ఇంకెవరు మెహెరీశుడే. 1942లో జరిగిందీ వేడుక నాసిక్ నగరంలో. వేడుకగా జరుగుతున్న పెళ్ళి సంబరాలని సినిమా తీశారు.
ఆ సినిమా తీసింది ఆలీ అన్న. అతడ్ని ముద్దుగా "దాదు" అని పిలిచేవారు.
సినిమా తీస్తుంటే, వో అనూహ్యమైన సంఘటన జరిగిందట.
కెమేరా దృష్టి బాబావారి పై పడటం, ప్రభువు తల పంకించి ఆశీర్వదిస్తున్నట్లు చేయి ఎత్తడం ఒకేసారి జరిగాయట. ఆ దృశ్యం, అదే బాబావారు కెమేరా కేసి చూడటం నా కళ్ళపడింది. నమ్ము, నమ్మకపో, బాబావారు కావాలని అలా చేస్తున్నారేమో అనుకొన్నానని, ఆలీ అనేవాడు చాలాసార్లు.
ఇతగానికీ వో ముద్దు పేరుంది. ఇతడ్ని 'బగ్గూ' అని పిలిచేవారట.
రమ్జూ కుటుంబీకులు లోనావాలా నివాసులు. పూణే – ముంబాయి మార్గంలో వుండేవారు. మహారాష్ట్ర వాసులకి ఇదే వూటీ, మంచి పర్యటక కేంద్రం ఇప్పుడు. రమ్జూ అబ్దుల్లా బాబావారితో వుంటూనే సొంత పనులపై తిరుగుతూ వుండేవాడు. ఆ రోజుల్లో సతారాలో స్థిరపడింది అతని కుటుంబం. రమ్జూ వదిన హాజా, ఆమె భర్త కూడా బాబావారి కొంగుని పట్టుకొన్న ధన్యజీవులు. రమ్జూ పేరు చెప్పి,

బాబావారికి మరో కల్నల్ ఇరానీ (మెహెరా మామయ్య) దొరికాడు.
అతగాడు ఎవరో కాదు. రమ్జూ రెండవ కొడుకు.
తండ్రికి బాబావారిపై ఎంత గురివుందో అంతకి రెట్టింపు విముఖత కొడుక్కి
బాబావారంటే. కమ్యూనిస్టు భావాలు ఎక్కువ అతనికి.
బాబావారిని నమ్మవద్దనేవాడని, ట్రస్టు చైర్మన్ శ్రీధర్ కేల్కర్ అంటారు.
మెహెరీశంలో ఇటువంటి సందర్భాలు ఎన్నో ఎన్నెన్నో.
తమకి వ్యతిరేక ప్రచారం చేసేవాళ్ళు కూడా తమ సేవచేస్తున్నారని
మెహెరుడు చాలాసార్లు అన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వరంగ బస్సు సర్వీసుల సంస్థ
(ఆర్.టి.సి.)లో స్టోర్ మానేజర్‌గా పనిచేసిన రమ్జూ రిటైర్ అయ్యాక పూణేలో
స్థిరపడ్డారు. తరుచు మెహెరాబాద్‌కి వచ్చేవారు.
టాక్సీ కానీ, ట్రస్టు కారు కానీ ఎక్కేవాడు కాదు.
"బస్సుల వాడిని కదండీ. ఆర్.టి.సి బస్సులో వస్తాననే వాడు".
ఒకసారి అమరతిథి తర్వాత పూణే వెళ్ళడానికి బస్సు కోసం ఎదురుచూస్తూ
నిలబడ్డాడాయన ధుని దగ్గర. బస్సు ఎంతసేపటికీ రాలేదు.
పూణే మీదుగా ఢిల్లీ వెడుతున్న వో జంట ఆయన్ని చూశారు.
"మాతో రండి సార్. మా టాక్సీలో బోల్డంత చోటుందని", బ్రతిమిలాడితే,
కొంచెం సిగ్గుపడుతూ, మరికొంచెం మొహమాటపడ్తూ,
టాక్సీ ఎక్కాడట ఆలీ రమ్జూ. పూణే వెళ్ళాక, మీ యిల్లు ఎక్కడో చెప్పిండి,
మేము దింపుతాము అంటే వినిపించు కోకుండా, ఎయిర్ పోర్ట్ దగ్గర దిగి పోయి,
ఇదిగో సిటీ బస్సు వెడుతోంది, అది ఎక్కుతాను అంటూ,
వడి వడిగా నడుస్తూ, ఆయన బస్సు కేసి వెడుతుంటే,
ఆ నవదంపతులు విస్తుపోయి చూస్తూ నిలబడి పోయారు.
అదొక కొత్త అనుభవంవారికి.
మెహెరీశంలోనే ఇటువంటి వ్యక్తులు తారస పడతారనిపించింది వారిద్దరికి.
ఆలీ రమ్జూ కొంతకాలంగా అస్వస్థులుగా వుంటున్నారు.
జూలై 31న కన్ను ముశారు. జైబాబా.

***



## మెహెర్‌బాబా పత్రిక ఆన్‌లైన్‌లో

**www.srimeherbaba.com** సందర్శించండి!!

మాస్టర్ ప్లాన్

# మహా పుణ్య క్షేత్రం-మెహెరాబాద్

## అవతారుని కార్యక్షేత్రం



ముసాయిదా మాస్టర్ ప్లాన్

**ఏకేశ్వరుడిటనే సలిపెను ఏకాంతవాసములు, అవతారుని ప్రేమ కిదియే ఆలవాలము...** ఇది సివై చింతామణి రాసిన గీతంలోని అక్షర సంపద. రానున్న రోజుల్లో ప్రపంచం నలుమూలల నుండి విచ్చేసే వేలాదిమంది బాబా ప్రేమికులతో ఈ మహా పుణ్యక్షేత్రం మహావైభవోపేతంగా అలరారనుంది. ఈ సందర్భంగా బాబా ట్రస్టు త్వరలో చేపట్టనున్న మాస్టర్ ప్లాన్ విశేషాల గురించి సంక్షిప్తంగా తెలియజేస్తూ శ్రీ మల్లాది రామారావ్ గారు పంపిన సమాచారాన్ని ప్రత్యేక శీర్షికగా అందజేస్తున్నాం. దయచేసి గమనించగలరు.

***

మెహెరాబాద్- మెహెరాజాద్. ఈ రెండింటి నడుమ వుంది మెహెర్‌నజర్. అదే ఇప్పటి ట్రస్టు ఆఫీసు. వొకప్పటి ఖుస్రూ నివాసం. ఉపాసనీ మహరాజ్ పాదధూళి పడి పావనమయిందీ భవంతి. అవతారుడే స్వయంగా ఆరతి పట్టాడా సద్గురువుకి ఇక్కడే. ఈ యుగంలో తమదే ఆఖరి అవతారమని మెహెరుడు చాలాసార్లు అన్నారు.

తమ సమాధి మందిర దర్శనానికి ప్రపంచ ప్రజ తరలి వస్తుందన్నారు. ఆ శుభ ఘడియ ఏనాటికి వస్తుందో సూచనప్రాయంగా కూడా చెప్పలేదు మెహెరీశుడు. కరోనా వచ్చింది కాబట్టి రావద్దు అన్నా, సమాధి దర్శనానికి వస్తున్నవాళ్ళు వస్తున్నారు. కిటికీ నుంచి సమాధిని దర్శించి తృప్తిపడుతున్నారు. కాబట్టి తీర్థయాత్రికుల రద్దీ పెరగటం ఖాయం. అందుకు తగిన ప్రణాళికని తయారుచేయటం మన కర్తవ్యం. ఈ బృహత్తర కార్యక్రమాన్ని ట్రస్టు వారు చేపట్టారు. సుమారు ఆరు సంవత్సరాలపాటు తర్జనభర్జన పడి రూపొందించారా కార్యక్రమాన్ని. మెహెర్ ప్రేమికలోకంతో సంప్రదించి ఆ పథకానికి తుది మెరుగులు దిద్దారీమధ్యనే. ఈ విషయాన్ని ట్రస్టు ఛైర్మన్ శ్రీధర్ కేల్కర్ వెల్లడించారు. సాయినాధుడు కొలువైన షిర్డీ పుణ్యక్షేత్రం ఎలా విస్తరించిందో గమనించారు. 70వ దశకంలో అసలు రద్దీ లేదక్కడ. సాయి మహిమ సినిమా వచ్చాక అందరి దృష్టిలో షిర్డీ పడింది. భక్తుల రాక పెరిగింది. ఇప్పుడు రోజూ 50 వేలమంది వస్తున్నారట అక్కడికి. శెలవ రోజుల్లో, పుణ్యదినాల్లో భక్తుల సంఖ్య మరింత ఎక్కువ అవుతోంది. మెహెరాబాద్ విషయంలో కూడా యిలా కాకూడదని లేదు. అయితే అలా ఎప్పుడు జరుగుతుందో ఎవరికీ తెలీదు. ఆ ఘడియ కోసం ఎదురుచూస్తూ కుర్చొని, అప్పుడు శ్రీకారం చుట్టలేరుగా భక్తుల సదుపాయాల కోసం. సుమారు పది లక్షలమంది వచ్చినా సరిపోయే ఏర్పాట్లు చేయాలన్నది ట్రస్ట్ సంకల్పం. అంత భారీ స్థాయి ఏర్పాట్లు వొక్కసారిగా చేయలేరు. కాబట్టి మూడు అంచెల పథకాన్ని చేపట్టారు.

**మెదటి దశ- ఇప్పటి కంటే రెండు రెట్లు ఎక్కువ భక్తుల రాక ,**

**రెండవ దశ- ఐదు రెట్లు ఎక్కువ భక్తుల రాక, మూడవ దశ- ఇరవై ఐదు రెట్లు ఎక్కువ భక్తుల రాక.** ఈ మూడవ దశ లక్ష్యం - పది లక్షల మంది భక్తులకి దర్శనం, విశ్రాంతి సదుపాయం. మూడవ దశ నాటికి పది లక్షల పైబడి వస్తే? వస్తే రావచ్చు. అందుకుతగ్గ బందోబస్తు ఈ త్రిదశ పథకం చేస్తుందన్నది ట్రస్టువారి నమ్మకం. ట్రస్ట్ రూపొందించింది మాస్టర్ ప్లాన్. మరి,అవతారుని మాస్టర్ ప్లాన్ ఎలా వుంటుందో భవిష్యత్ చెప్తుంది. ఒక్కటి మాత్రం స్పష్టం. రానున్న తరాల కోసం ఇప్పటి నుంచి తగిన ఏర్పాట్లు చేయాలి మెహెరాబాద్- మెహెరాజాద్, మెహెర్ నజర్‌ల దగ్గర. ఏమాత్రం అశ్రద్ధ, అజాగ్రత్త, అనాసక్తి తగదు. ట్రస్ట్ వారికీ సంగతి బాగా తెలుసు. సుమారు ఐదు వందల ఎకరాల స్థలంలో విస్తరించాయి ట్రస్ట్ కార్యక్రమాలు. భవిష్యత్ విస్తరణకి మరింత స్థలం అవసరం అంటే స్థానికుల పొలాలను కొనాలి. ఆ జాగాలో భవంతులు నిర్మించాలి. ఇప్పుడే స్థలం ఖరీదు ఆకాశానికి అంటుతోంది. ట్రస్ట్ భవిష్య ప్రణాళిక పేరుతో, తెలుగువారి ఇండ్ల వేట పేరుతో మెహెరాబాద్‌లో స్థలం ఖరీదు నింగికి ఎగసిపడుతోంది. మరిఅంత డబ్బులేని

ట్రస్ట్‌కి ప్రేమికలోకం భూరి విరాళాలు యివ్వాలి. అప్పుడే ట్రస్ట్ కార్యక్రమాలు సాఫీగా నడుస్తాయి. ప్రేమికలోకం ఆ దివ్యధామంలో సేదతీరుతుంది తనివితీరా.

## ట్రస్ట్‌వారి తాజా ఆదాయ - వ్యయాలు

2020-21 వ సంవత్సరంలో అంటే ఈ మార్చితో అంతమైన ఆర్థిక సంవత్సరంలో రూ. 6.9 కోట్లు విరాళాలు వచ్చాయి. మూలనిధి నిమిత్తం రూ. 5.1 కోట్లు వస్తే, నిధి విరాళాలు, ఏపనికయినా ఖర్చుచేసేందుకు యిచ్చిన దానాలు, రూ. 1.8 కోట్లు. నిరుడు (2019-2020) ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే, ఈ ఏడాది 15.5 శాతం ఎక్కువ విరాళాలు వచ్చాయి. కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తున్న రోజుల్లో ఎక్కువ విరాళాలు రావటం హర్షణీయమే అయినా, నానాటికీ పెరుగుతున్న ఖర్చుల దృష్ట్యా, ప్రేమికలోకం మరింతగా విరాళాలు యివ్వాలి. ఈ ఏడాది నికర ఖర్చు రూ. 8.20 కోట్లు. నిరుటికంటే ఇది రూ. 14.4 లక్షలు ఎక్కువ. ఖర్చులో అధిక శాతం అంటే 70 శాతం జీతభత్యాలపైనే జరుగుతోంది. ఉద్యోగుల సంఘంతో కుదుర్చుకొన్న కొత్త ఒప్పందం పేరు చెప్పి ఈ ఖర్చు కొంచెం పెరిగింది. ఒప్పందం క్రింద ఇవ్వవలసిన బకాయిలని ఈ ఏప్రిల్‌లో యిచ్చారుట. కరోనా బాధితులకి సహాయార్థం, ట్రస్ట్‌వారు సుమారు రూ. 53 లక్షలు ఖర్చు చేశారు. ఆరంగావ్, పింపలగావ్‌వాసులకి ఎప్పటిలానే సహాయం చేస్తున్నారు. ఈ ఖర్చు పెరుగుతోంది కరోనా పేరుచెప్పి. ప్రేమికుల రద్దీ తగ్గింది. ఎవర్నీ రావద్దన్న ఆంక్షవున్నా వచ్చినవారు వస్తున్నారు కానీ, వారి సంఖ్య బహు స్వల్పం. ఈ పేరు చెప్పి యాత్రికుల భోజన, వసతి సదుపాయలపై ఖర్చు అంతగా లేదీసారి. అయితే ఎమ్‌పిఆర్, ఎమ్‌పిసి, డి, సి హాస్టల్ నిర్వహణ భారం తప్పదుకదా. ఏతావాతా ఈ ఖర్చు రెండు కోట్ల పైచిలుకే. ప్రభుత్వ తక్కువ వడ్డీ విధానం వల్ల, అందరిలాగా, ట్రస్ట్ వారు చిక్కుల్లో పడ్డారు. చిక్కులు అంటే వడ్డీ రాబడి తగ్గడమే. గవర్నమెంటు నిబంధనల ప్రకారం, ట్రస్ట్ నిధులని షేర్లలో పెట్టటానికి లేదు. బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో మదుపు చేయాలి లేదూ గవర్నమెంట్ బాండ్లలో పెట్టాలి. ట్రస్ట్‌వారు అదే చేస్తున్నారు చాలా ఏళ్ళుగా. వచ్చిన వడ్డీ సొమ్ముని ధార్మిక కార్యక్రమాలకి వినియోగిస్తున్నారు. తాజా వడ్డీ విధానం వల్ల, ట్రస్ట్ వారి వడ్డీ రాబడి ఏడాదికి రూ. 6.60 లక్షలు. ఇది నిరుటి కంటే 2 శాతం తక్కువ. గమ్మత్తు ఏమిటీఅంటే, ఈ ఏడాది డిపాజిట్లు రూ. 4 కోట్లకి పైగా పెరిగాయి. ఆ పెరుగుదల, వడ్డీ రాబడిలో కనబడలేదు సరికదా వచ్చే ఆర్థిక సంవత్సరం, అదే 2021-22 ఆర్థిక సంవత్సరం ట్రస్ట్ బడ్జెట్ లోటులో పడిందని ఛైర్మన్ శ్రీధర్ కేల్కర్ అంటున్నారు. ఎంత లోటు? **రూ. 1.50 కోట్లు.**

**ఇది భర్తీ చేయాల్సిన ధర్మం ప్రేమికలోకానిదే!!**

***

## కొత్త పుస్తకం




## సద్యః ఫలితం

మెహెర్‌బాబా పత్రిక ప్రారంభించి రెండు దశాబ్దాలు నిండిన శుభ తరుణంలో **"సద్యః ఫలితం"** – (తక్షణ ఫలితం లభిస్తుంది) మకుటంతో రమారమిన 40 కథాంశాలతో ఓ చక్కని పుస్తకాన్ని పాఠకులకు ఓ చిరుకానుకగా అందజేసే ప్రయత్నం చేస్తున్నాం. డాక్టర్ మల్లాది శారద మెహెర్‌బాబా పత్రికలో గత కొన్నేళ్ళుగా రాస్తున్న అవతారుని సందేశాలతో కూడిన కథాంశాలలో కొన్నింటిని ఈ పుస్తకంలో ప్రచురిస్తున్నాం. ఈ పుస్తకాన్ని త్వరలో ప్రచురించి పాఠకులకు అందజేసే ప్రయత్నం చేస్తున్నాం.
దయచేసి పరిశీలించగలరు.

# విజయనగరం కేంద్రంలో ఏకనామం

విజయనగరం బాబా కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా 2021 ఆగస్టు 15న ఉదయం 7 నుండి సాయంత్రం 7 వరకూ అవతారుని ఏకనామ స్మరణ నిర్వహించినట్లు అధ్యక్షులు శ్రీ కొల్లి రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏకనామ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలలోని బాబా ప్రేమికులతోపాటు, ఉత్తరాది రాష్ట్రాలవారు కూడా అనేకమంది ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. ఉదయం 7 నుండి ప్రతి అరగంటకు చొప్పున (24 బ్యాచిలలో) మొత్తం 282 మంది ప్రేమికులు అవతారుని నామస్మరణ ఏకబిగిన 12 గంటలు నిర్వహించారు. విజయనగరం బాబా కేంద్రం గత 30 సంవత్సరాలుగా ప్రతి ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రత్యేకంగా ఏకనామ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని శ్రీ కొల్లి రామారావ్ తెలిపారు. ఐతే, గత కొన్నేళ్ళుగా, స్థానిక ప్రేమికులతోపాటు ఇతర రాష్ట్రాలలోని వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం.



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925 నుండి...) - తెలుగుసేత:
**శ్రీ మల్లాది రామారావ్, మెహెరాబాద్**

(గత సంచిక తరువాయి)

అక్టోబరు రెండవ తేదీన మెహెరీశుడు, మహాత్ముడు కలిసిన సంగతి
పాఠకులకు తెలుసు. చాలాసేపు జరిగింది వారిద్దరి గోష్ఠి.
బాబా వారిని త్వరగా మౌన విరమణ చేయమని గాంధీ కోరారు.
రాజకీయ వ్యాసంగం త్వరగా పూర్తిచేసుకొని తమ ఆశ్రమానికి
రమ్మనమని బాబా హితవు చెప్పారు గాంధీ గారికి.
వీరి గోష్ఠిని దగ్గర నుంచి చూసిన ఎల్సీకి మెహెరీశుని
ఆశీస్సులు తీసుకోవాలని అనిపించింది.
ఆమె మరెవరో కాదు గాంధీ గారి దగ్గర పనిచేస్తున్న బ్రిటీషు వనిత.
తన మనసులో కోరికను మెహెరునికి వినిపించింది.
రా! నా దగ్గరకు వస్తానంటే వద్దంటానా అన్నారు బాబా.
ఆనందంతో పొంగిపోయింది.
బాబా వారు కిట్టీదేవీ ఇంటికి తిరిగి వచ్చిన కాసేపటికి,
ఆమె కూడా వచ్చింది. ప్రభువుకు అభివాదం చేసింది.
ఆమెను ప్రేమగా అక్కున చేర్చుకున్నారు మెహెరీశుడు.
ఎంత అదృష్టం చేసుకున్నానో ఈ వేళ అనుకున్నది. కళ్లు చెమర్చాయి.
దొరుకునా ఇటువంటి భాగ్యం మరెప్పుడైనా అనుకున్నది.
ఆ మాటే ప్రభువుకు మనవి చేసింది. నా జన్మ ధన్యమైంది ప్రభు అన్నది.
మీరెంత మహోన్నతమూర్తులో అంటూ అంజలి ఘటించింది.
మెహెరీశా మీరంటే నాకెంతో ఇష్టం.
మిమ్మల్ని ఎంతగా ఆరాధిస్తున్నానో చెప్పలేను మాటల్లో అంటూ
కొంచెం తటపటాయించింది. ఏమిటి అన్నట్టు మెహెరీశుడు ఆమెకేసి చూసాడు.
'ప్రభు నేను మనసావాచా నా ప్రేమాంజలి సమర్పిస్తున్నాను.
మరి మీరు ఈ దీనురాలిపై కించిత్ ప్రేమ వర్షం
కురిపించరా అని అర్థించింది ఎల్సీ. ప్రభువు ప్రసన్నంగా చూసారామె వైపు.

నీ కెందుకు ఆ అనుమానం అని అడుగుతున్నారా అనిపించింది ఆమెకు.
'మంచి మనసు నీది' అని బాబా వారన్నారు.
నిజంగానా బాబా అంటూ ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యింది.
ఎడ్నా బ్రెన్ అన్న మరో బ్రిటిషు వనిత కూడా బాబా ప్రేమవాహినిలో
మునిగి తేలింది ఆ వేళ. ఆమె కూడా ఎల్సి లాగే, గాంధీ గారి దగ్గర పనిచేస్తోంది.
రేపు అంటే అక్టోబరు మూడున బాబా వారు టర్కీ బయలుదేరుతున్నారు.
మళ్లీ తిరిగి వస్తామంటున్నారు కానీ, వస్తారో, రారో తెలియదు ఎవరికి.
తెల్లవారితే బాబా వెళ్లిపోతారన్న దిగులుతో కిట్టీ ప్రభృతులకి
దుఃఖం ముంచుకు వచ్చింది. బాబావారి చుట్టూ చేరారు.
రాత్రి ఒంటిగంట కొట్టినా కదలలేదు.
డెలియా, మార్గరెట్, కిమ్, మింటా, క్విన్ టిన్, పర్ధంలకి
నోటి మాట రావడం లేదు. కన్నీటిధార ఆగడం లేదు.
ప్రభువుకు ఇదేమి పట్టినట్టు లేదు. ఎందుకయ్యా మీకు దుఃఖం
నేనేమి చెప్పాను. చింతలకు దూరంగా ఉండమన్నాను.
సంతోషంగా, ఆనందంగా ఉండండి ఎప్పుడూ అన్నానా లేదా అని
నిలదీస్తున్నట్టుంది ప్రభువును చూస్తుంటే.
ఆయన ఎంతో అందంగా కనిపిస్తున్నారు.
వేయి కోట్ల దీప కాంతితో మెరిసిపోతున్నట్లున్నారు.
కిట్టీ ప్రభృతులకు మండలి వారిపై ఈర్ష్య పుట్టింది.
ఈర్ష్య కోపంగా మారింది.
ఎంత నిర్దయులయ్యా మీరు మా ప్రియతముడుని తీసుకుపోతున్నారా!
మాకు దూరం చేస్తున్నారా! ఇదేమి న్యాయమయ్యా !
మేము ఏమి పాపం చేశాము అని నిలదీశారు మనస్సులోనే.
మా ప్రభువుని తీసుపోకండి, మాతో ఉండనీయండి అని వేడుకున్నారు.
తమది మూగ వేదన అని తెలుసు కానీ తట్టుకోలేకపోతున్నాం.
సర్వం తెలిసిన ప్రభువు వీరి గోడు పట్టించుకోలేదు సరికదా
పాల్ రా బెసన్ రికార్డు వేయమన్నారు.
గ్రామ్‌ఫోన్ తెచ్చారు. ఆ రికార్డు వేశారు.
పాట అయిపోగానే ప్రొద్దు పోయింది వెళ్లి పడుకోండి.
పొద్దుటే బయలుదేరాలి కదా అన్నారు మెహెరుడు.
కిట్టీ ప్రభృతులు లేచి నిలబడ్డారు.

ప్రభువుకు నమస్కరించి నిష్క్రమించారు మౌనంగా.
కిట్టీ తన గదిలో అడుగు పెడుతుంటే ప్రభువు పిలుపు వినిపించింది.
మెహెరీశుడు రమ్మంటున్నారు అని మండలి వారొకరు
ఆ తీయని కబురు మోసుకువచ్చారు. అంతే ఆ ఇల్లాలు పరుగెత్తుకు వెళ్లి
బాబా వారి గదిలో వాలింది. రా ఇలా రా ఇట్లా కూర్చో అన్నారు ప్రభువు.
అక్షరఫలకం తీసుకున్నారు. చూపుడువేలు అక్షరాలపై కదులుతుంటే,
కిట్టీ శ్రద్ధగా చదివింది. బాబా వారొక చిక్కు ప్రశ్న వేస్తున్నారు.
'ఏది గొప్పది – మీపైన నా ప్రేమ గొప్పదా?
నాపై మీ ప్రేమ గొప్పదా? ఈ రెండింటిలో ఏది గొప్ప'.
ఇదేమి ప్రశ్న బాబా అనిపించింది. కాసేపు విస్తుపోయింది.
ప్రభువుకేసి తేరిపార చూసింది. ప్రేమమూర్తి దయామూర్తిగా దర్శనమిస్తున్నాడు.
అంతే, ఠపీమని చెప్పింది. మాపై మీ ప్రేమ గొప్పది బాబా అన్నది.
నువ్వు ప్రేమతో దరికి తీసుకోబట్టి కదా మేము నీ సన్నిధికి
రాగలిగాము అనిపించింది ఆమెకు ఆ క్షణంలోను, ఆ దరిమిలా కూడాను.
బాబా వారి సన్నిధి నుంచి తిరిగివచ్చి అలా నడుం వాల్చింది.
జిన్నీ మూలుగుతో మెలుకువ వచ్చింది. గడియారం కేసి చూసింది.
గంట నిద్ర పోయానన్నమాట అనుకుంటూ ఏమయింది, పాపా,
ఎందుకు ఏడుస్తున్నావ్ అని అడిగింది.
చిన్నారి నెప్పితో మెలికలు తిరిగి పోతుంది. పాదం నెప్పి పెడుతోందట.
మొన్న కూడా చెప్పింది ఈ మాట. పని హడావిడిలో పెద్దగా పట్టించుకోలేదు.
బహుశా వెంటనే బాబా వారికి చెప్పి ఉంటే, ఏదయినా ఉపశమన మార్గం
చెప్పేవారేమో అనుకుంది. వెంటనే బాబా వారి దగ్గరకు పరుగెత్తింది.
చిన్నారి జిన్నీ గురించి చెప్పింది. ప్రభువు వెంటనే మేడ దిగి వచ్చారు.
పాపాయికి కాస్తంత ఊరట కలిగించారు. కిట్టీకి చీవాట్లు పెట్టారు.
మొన్నటి నుంచి జిన్నీ బాధపడుతుంటే తమకి ఎందుకు చెప్పలేదన్నారు.
నాకు చెప్పనక్కర్లేదు అనుకున్నావా? ప్రభువు నిలదీశారు.
కిట్టీ భయంతో వణికిపోయింది. పొరపాటయ్యింది ప్రభూ అంటూ
నీళ్లు నమిలింది. ఇంతకీ ఏమయ్యింది అంటే, అంటూ అసలు కారణం చెప్పింది.
ప్రభూ మీరు సర్వాంతర్యామి మీకిటువంటి చిన్న విషయం,
అదే కాలి నెప్పి గురించి చెప్పొచ్చా? అనుకున్నాను అంది.
నేనొకవేళ చెప్పాననుకోండి ఇంత చిన్న విషయం పట్టించుకొనేంత
తీరిక ఉంటుందా మీకు అనిపించింది. అందుకనే చెప్పలేదు అని అన్నది.

బాబా వారు కొంచెం కోపంగా చూశారు ఆమె కేసి.
ఇంకెప్పుడు ఇలా చేయకు అంటూ గట్టిగా వార్నింగ్ ఇచ్చారు.
ఎప్పుడు ఏ ఇబ్బంది వచ్చినా సరే వెంటనే తమకి చెప్పమన్నారు.
ఏ విషయం సక్రమంగా జరగకపోయినా సరే తడుముకోకుండా చెప్పాలి అన్నారు.
కిట్టీ తలవూపింది. కిట్టీ సోదరి మేక్లాస్ ఆ వేళ కొంచెం హంగామా చేసింది.
ఏమయ్యింది అంటే బాబా వారు టర్కీ వెడుతున్నారు కదా,
అటునుంచి అమెరికా వెళ్లవచ్చు, లండన్ వస్తారన్న భరోసా లేదు.
ఈ దిగులుతో కుమిలి పోయింది, దుఃఖం పొర్లి వచ్చింది.
అంతే బాబావారి భుజాలపై వొరిగి పోయింది.
ఆమె కన్నీటి ధారలతో బాబావారు తడిసిపోయారు.
అనునయించిన కొద్దీ దుఃఖం పెరిగింది.
అలా రెండు గంటలకు పైనే బాబావారి భుజాలపై తల వాల్చి ఎక్కి ఎక్కి ఏడ్చింది.
ప్రభు పాదాలపై పడింది. గట్టిగా పట్టుకున్నది
నన్ను వదిలిపోవు కదా బాబా అంటూ కన్నీటి అభిషేకం చేసింది.
పాదాలని ముద్దు పెట్టుకుంది. ప్రభువు ఆమెను ఓదార్చారు.
అమెరికా వెడితే, మీ దేశం కెనడా వస్తాలే అన్నారు.
ఆమె ఇంటిని పావనం చేస్తానన్నారు.
నిజంగానేనా అన్నది దుఃఖం దిగమింగుకుంటూ,
ఆహా! నిజంగానే వస్తాను కెనడాకి, అమెరికాకి వస్తే అన్నారు ప్రభువు.
ఆమె మనసు కుదుటపడింది. కిట్టీ హమ్మయ్య అనుకుంది.
పాఠకులకు తెలుసుగా మేక్లాస్ కెనడా దేశస్థురాలు.
భళ్లున తెల్లవారింది. ప్రభువు టర్కీ యాత్రకు రంగం సిద్ధమయ్యింది.
లండన్ నుంచి ఇస్తాంబుల్‌కి మూడు రోజుల ప్రయాణం.
అదీ రైలులో. ఫ్రాన్స్, ఇటలీ, యుగోస్లావియా దేశాల మీదుగా వెళ్తుంది రైలు.
అయితే ఈ రైలు లండన్ నుంచి బయలుదేరదు.
లాంచీలో సముద్రం దాటి ఫ్రాన్స్ గడ్డపై కాలు పెట్టి
"కలే" అన్న ఊర్లో రైలు ఎక్కాలి.
కలే చిన్న ఊరేమీ కాదు చాలా పెద్ద రేవు పట్టణం.
ఒకప్పుడు బ్రిటీషు వారి చేతుల్లో ఉందీవూరు.
మంచి వాణిజ్య కేంద్రం కూడా.
సిగరెట్లు, మద్యం గిడ్డంగులు కనిపిస్తాయి ఎటుచూసినా.
చేపల మార్కెట్టు ప్రత్యేక ఆకర్షణ ఇక్కడ.

రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మన్ విమానాలు బాంబుల వర్షం
కురిపించాయి ఇక్కడ. జర్మనీయుల చేతిల్లోకి వెళ్లింది ఆ దరిమిలా ఈ ఊరు.
అదీ కొద్దిరోజుల మాత్రమేననుకోండి. ఈ ఊరికి మరో విశేషం ఉంది.
ఒకనాటి ఫ్రాన్స్ అధినేత ఛార్లెస్ డీగాల్, ఈ వూరి చర్చిలోనే పెళ్లి చేసుకున్నారు.
ఇక్కడ వింతలు, విశేషాలు చూడడానికి అనండి, వ్యాపారం పేరు చెప్పి అనండి
ఏటా కోటి మంది వరకు వస్తుంటారట "కలే"కి.
మెహెరీశంలోకి వస్తే బాబా వారు ఎక్కవలసిన రైలు
సింపిల్టన్ వోరియంట్ ఎక్స్‌ప్రెస్. విదేశీ యాత్రికుల కోసం ప్రత్యేకంగా
వేశారీ రైలును. ఆధునిక సౌకర్యాలు మెండుగా సమకూర్చారు.
అప్పట్లో లండన్ వాసులు టర్కీ వరకూ వెళ్లాలంటే ఈ రైలు ఒక్కటే దిక్కు.
అక్టోబరు 3వ తేదీ మధ్యాహ్నం బాబావారు సింపిల్టన్ వోరియంట్ ఎక్స్‌ప్రెస్
ఎక్కారు. ఆఘా అలీ, ఛాన్జీ, రుస్తుం బాబావారి వెంట టర్కీ బయలుదేరారు.
బాబావారి పిలుపుపై మెరిడిత్ కూడా బయలుదేరారు.
అతగాడు నిన్న అంటే రెండవ తేదీన తూర్పు చల్లాకోంబ్ నుంచి వచ్చాడు.
ఇదిగో ఇప్పుడు రైలు ఎక్కాడు. వీరంతా రాత్రి నిద్రపోతుండగా
రైలు ఇటలీ దేశంలో ప్రవేశించింది.
మిలాన్ నగరంలో ఆగేసరికి భళ్లున తెల్లవారింది.
రైలు స్టేషనులో అగడం, జైబాబా అంటూ ఎనిడ్ ప్రభువుకి అభివాదం చేయడం
ఇంచుమించు ఒక్కసారిగా జరిగాయి. మెహెరుడు ఆమెకి శుభాశీస్సులు చెప్పారు.
ఆమె తెచ్చిన అల్పాహారం స్వీకరించారు. పళ్లు, బిస్కట్లు, కేకు వగైరా తెచ్చింది.
అదే మనవాళ్లయితే ఇడ్లీ, ఉప్మా, దోస ఏదో ఒకటి తీసుకువస్తారు.
మన ఉత్తరాది వాళ్లయితే చపాతీ, పరోటా వగైరాలు తెస్తారు.
ఏ ప్రాంతం అలవాట్లు వాళ్లవి. మనం తప్పు పట్టకూడదు.
ప్రభువు ఆనందంగా స్వీకరించారు ఎనిడ్ తెచ్చిన అల్పాహారాన్ని.
ఛాన్జీ ప్రభృతులు కూడా వో పట్టు పట్టారు.
హమ్మయ్య నా ఆతిధ్యం, మెహెరీశునికి నచ్చిందని
హాయిగా ఊపిరి తీసుకున్నది ఎనిడ్. ఇంతలో రైలు బయలుదేరింది.
కనిపించినంత దూరం చేయి ఊపుతూనే ఉందామె. ఆదొక తృప్తి.
ఇహ రైలు రెండవ మజిలీ వెనిస్ నగరం.
అక్కడ నుంచి కొంచెం ఉత్తరంగా, మరికొంత ఈశాన్యంగా కదులుతూ
ట్రిస్టే, బెల్‌గ్రేడ్, సోఫియా నగరాల్లో ఆగుతూ ఇస్తాంబుల్ చేరింది.
ఈ ఊరే టర్కీ రాజధాని. అప్పటికి బయలుదేరి మూడు రోజులు అయింది.

స్టేషను బయటకు వస్తూనే ఛాన్జీ గారు టాక్సీ మాట్లాడాడు.
ఎక్కడికి వెళ్లాలంటే హెూటల్ కాంటినెంటల్‌కి పోనీ అన్నాడు.
అక్కడ ఏర్పాటు అయింది ప్రభువుకు బస.
ఆ వేళ అదే అక్టోబరు ఆరవ తేదీ టర్కీలో జాతీయ సెలవుదినం.
ఆ వాళ్టి విశేషం మిలిట్రీ పేరెడ్. మన రిపబ్లిక్ దినోత్సవం నాడు చేసే
సైనిక కవాతు,శకటాల ప్రదర్శన మాదిరిగానే, టర్కీ సైనిక విన్యాసాలు జరుగుతున్నాయి.
ఆ కవాతు చూడడానికి జనం తండోప తండాలుగా వచ్చారు.
బాబావారి టాక్సీ ఆ జనసందోహం మధ్య  నెమ్మదిగా నడిచింది.
యుగావతారుడికి జనసందోహం అట్టహాసంగా స్వాగతం పలుకుతున్నట్లుంది
ఆ దృశ్యం చూస్తుంటే. దేవదేవుడు మనమధ్యకి వచ్చాడని కానీ,
తమ నగరాన్ని పావనం చేస్తున్నారని కానీ ఆనాటి ప్రజలకి తెలిసి ఉండకపోవచ్చు.
మెహెరుడు లండన్లో అడుగు పెట్టినపుడు యింతేగా జరిగింది.
జనంతో కిక్కిరిసిపోయినాయి రోడ్లన్నీ ఆ మహానగరంలో ఆనాడు.
ఇలా ఎందుకు జరిగినదో చరిత్రకందని చిదంబర రహస్యం.
బహుశా ఆ వందలాది, లక్షలాదిమందిలో ఏ ఒక్కడికో తెలిసి ఉండవొచ్చు
మెహెరీశుని గురించి. ఆ ఒక్కడే మెహెరీశుని ఏజెంటు అయ్యి ఉండవచ్చు.
ఈ ఏజెంట్లు అందరికీ మెహెర్ ప్రభువు ఎలా ఉంటాడో తెలీదట.
మెహెరుడు ఎవరో తెలుసు. ఆయన ఆదేశాలను ఆచరించడం
తమ కర్తవ్యమని తెలుసు. ఈ మాటను బాబా వారే సెలవిచ్చారొకసారి.
ఇస్తాంబుల్ పురవీధుల్లో బాబావారి టాక్సీ వెడుతుంటే చాలామంది చూసారట.
ఈ స్ఫురద్రూపి ఎవరిని ఆశ్చర్యపడ్డారట. ఆదీ కాలమహిమ అంటే.
బాబావారు చూపరుల దృష్టిని ఆకర్షించడానికి మరో కారణం
ఆయన రింగు రింగుల పొడవాటి జుట్టు.
లండన్లో ఉన్నన్ని రోజులు టోపీ పెట్టుకొనేవారు,.
అక్కడ సాంప్రదాయం అదే కదా. బహుశా చలిదేశం కావడంతో
బ్రిటీషువారు టోపీ పెట్టుకుంటారు ఎప్పుడూ.
మీ ఊర్లో ఉన్నంతవరకూ మీ అలవాటే నా అలవాటు అంటూ బాబావారు టోపీ
ధరించారు. ఇప్పుడు, ఇక్కడ ఇస్తాంబుల్లో టోపీ అవసరం లేదు కదా. పొడువాటి
జుట్టు భుజాలపై పడి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.
ఆ సాయంత్రం నాటకం చూడడానికి వెళ్లారు అందరూ.
అదొక ఫ్రెంచి నాటకం. వీళ్లెవరికీ రాదు ఫ్రెంచి భాష.
నీకొచ్చా అని మెరిడిత్‌ని అడిగారు.

అబ్బే! రాదు అన్నాడతగాడు.
అయితే ఇక్కడ కూర్చొని ఏం చేస్తాం, పోదాం పదండి అన్నారు బాబా.
అలా ఆనాటికి తెరపడింది. మర్నాడు రుస్తుం మార్కెట్టుకు వెళ్లాడు.
తన కోసం టై కొన్నాడు. ఛాన్జీ కోసమని ఓ రెండు మూడు చెడ్డీలు తీసుకున్నాడు.
గదికి వస్తూనే మిత్రుడికిచ్చాడు వాటిని. ఆ సంగతి తెలిసి బాబావారు ఛాన్జీపై
మండిపడ్డారు. కోరికలు ఎక్కువవుతున్నాయి నీకంటూ చురకవేశారు.
నా దగ్గర దాపరికమా అన్నారు. అబ్బే! అదేమిలేదు బాబా అన్నాడతను.
నేనసలు ఆడగలేదు. రుస్తుం పట్టుకొచ్చాడు. నాతప్పేమి లేదన్నాడు నీళ్లు నములుతూ.
'నిజంగానా' అంటూ బాబా నిలదీశారు. నిజం బాబా, అబద్ధం ఎందుకు చెప్పాలి.
ఆ మధ్య నా చెడ్డీలు ఒకటో రెండు తీసుకున్నాడు రుస్తుం. తనవి చిరిగిపోయాయట.
అందుకని తీసుకున్నాడు నావి. ఇప్పుడు కొత్తవి తెచ్చి ఇచ్చాడు.
యిచ్చినమ్మ వాయనం, పుచ్చుకున్న వాయనం అంతే అని ఛాన్జీ అంటుంటే,
బాబావారు అతని మాటల్ని కొట్టి పారేశారు.
బాబావారి సంగతి మీకు తెలుసుగా పాఠక మహాశయా!
ప్రభువుకి కోపం వచ్చినా, ఆటపట్టించాలని అనుకున్నా ఆయన పెట్టే పరీక్ష
కొంచెం ఘాటుగానే ఉంటుంది. ఆ పరీక్షకి తట్టుకోవడం అందరి తరమూ కాదు.
మెహెరీశుడ్ని ఎన్నో ఏళ్లుగా సేవిస్తున్న ఛాన్జీ గారికి పరీక్షలు కొత్త కాదు.
ఎన్నిసార్లు అక్షింతలు పడ్డాయో. ఎన్నిసార్లు మొట్టికాయలు పడ్డాయో,
ప్రభువు రుసరుసలు అలవాటయి పోయినాయి, అంటాడు అతగాడు.
ఏం చేయాలి మిత్రమా! నన్ను వో పట్టు పట్టకపోతే ప్రభువుకి తృప్తి ఉండదు.
నాకలవాటు అయిపోయింది అనేవాడు. కానీ ఆ వేళ ఆ ఇస్తాంబుల్ నగరంలో
ప్రభువు అంటున్న ప్రతీ మాట తూటాల్లా తగిలాయి. తట్టుకోలేకపోయాడు.
ఏమిటీ ప్రభూ! ఎప్పుడయినా, ఏదయినా కావాలన్నానా?
ఇది తీసుకురండి అని అడిగానా? నా సంగతి మీకు తెలియదా?
అయినా నాపై ఇంతగా మండిపడతారా? నేచేసిన మహానేరం ఏమిటీ?
ఓ రెండు చెడ్డీలు పట్టుకువచ్చాడు రుస్తుం. అదీ నావి వాడుతున్నాడు కాబట్టి
కొత్తవి తెచ్చి ఇచ్చాడు. ఇందులో నా తప్పేంటి, నన్నెందుకు నిలదీస్తున్నారు?
నేనేమయినా గొంతెమ్మ కోర్కెలు కోరానా? ఏమన్నానా?
ఛాన్జీకి గుండె పిండేసినట్లయ్యింది. దయ చూపించవయ్యా ఈ దీనుడిపై అంటూ
కుమిలిపోయాడు. బాబావారతని గోడు పట్టించుకోలేదు.
సరికదా రెండు మొట్టికాయలు ఎక్కువగానే వేస్తున్నాడు.
ఇందంతా చూస్తున్న రుస్తుంకు అయ్యో పాపం అనిపించింది.

ఛాన్జీ తప్పేమున్నది. చిన్న చెడ్డీలకి ఇంత దండన అవసరమా అనిపించింది.
ఏ ముహుర్తాన బయలుదేరాడో ఈ ఐరోపా యాత్రకు ఛాన్జీ,
ప్రతీరోజూ ఏదో ఒక పేరు చెప్పి మొట్టికాయలు పడుతున్నాయి.
పాపం అనుకున్నాడు. ప్రతీ చిన్న విషయానికి ప్రభువు ఛాన్జీపై కస్సుబుస్సు
మనటం కిట్టీ కూడా చూసింది. ఉండబట్టలేక ఓ రోజున ప్రభువుని అడిగింది.
ఏమని ? ఏమని అంటే, ఛాన్జీ, రుస్తుంలు ఎప్పుడూ దిగాలుగా
కనిపిస్తున్నారు బాబా? ఏమయ్యింది బాబా వాళ్లకి, మీ దగ్గరే ఉంటారు కదా
వాళ్లిద్దరూ. అయినా వాళ్లని చూస్తుంటే పుట్టెడు దుఃఖంలో ఉన్నారనిపిస్తోంది
అని అన్నది. బాబావారు పక పక నవ్వారు.
రుస్తుం ఛానీలు దుఃఖంలో ఉన్నారంటావా ! అబ్బే వాళ్లకి దుఃఖం లేదు,
వాళ్లిద్దరూ దిగాలుగానూ లేరు, వాళ్ల బాధ దైవీప్రేమ బాధ.
నేనంటే ఇద్దరికీ వల్లమాలిన ప్రేమాభిమానం.
ఈ ప్రేమలో, అభిమానంలో కొట్టుకుపోతున్నారు.
ఆ భారం వల్ల కళ్లల్లో కనిపిస్తుంది దిగాలుగా నీకు అంతే, ఇంకేమీ కాదన్నారు.
బాబా ఉవాచ కిట్టీకి అర్థమయ్యిందో లేదో కాని తల మాత్రం ఆడించింది.
బాబావారితో ప్రయాణం ఓ వినోదయాత్ర కాదు చావుతో చెలగాటం వంటిది.
రుస్తుం ఛాన్జీ ప్రభృతులకి నిత్య అనుభవం ఇది. మొన్నటికి మొన్న పారిస్‌లో రైలు
ఆగినప్పుడు, ఛాన్జీ ప్లాట్‌ఫారం పైకి వెళ్లాడు కాఫీ తాగుదామని. అంతే చూసుకోండి.
బాబావారతన్ని ఎంతగా ఆటపట్టించారంటే, మహాప్రభూ, ఇంకెప్పుడూ బుద్ధి
ఉండగా, రైలు దిగను, ప్లాట్‌ఫారం పైకి వెళ్లను, కాఫీ తాగను అని లెంపలేసుకున్నాడు.
ప్రతీవాళ్లు అనుకుంటారు ఎంత అదృష్టమో బాబావారితో ఉండటమని.
నా సంగతి చూడండి ఎంత అదృష్టమో తెలుస్తుంది అనిపించింది.
ప్రభువు దగ్గర ఉండాలంటే అందరివల్ల కాదు, చాలా కష్టం బాబూ!
కష్టమయినా యిష్టమని ఏ కొందరో భరించగలరీ రంపపు కోత
అనుకున్నాడా వేళ ఛాన్జీ గారు. నా వల్ల కాదీ దాష్టీకం అనుకున్నాడు.
కొత్త చెడ్డీలని విసిరి పారేశాడు. నా వల్ల కాదు బాబా, నీ దగ్గర ఉండడం.
నా దారి నే చూసుకుంటా అన్నాడు కొంచెం నిష్ఠూరంగా.
పోతే పో నీ యిష్టం అన్నారు బాబావారు కొంచెం కోపంగా.
నువ్వు నన్నే బెదిరిస్తావా, నా మాటని పెడచెవిని పెడతావా,
ఎంత ధైర్యం నీకు, ఎవరికి కావాలి నువ్వు. పోతే పో నువ్వు పోతే నాకేంటి
నా పని నే చేసుకుంటాను. మౌన విరమణ చేస్తాను.
అక్షరపలకం అవసరం ఉండదు నాకు. అక్షరపలకం తలపోటు తెస్తోంది.

ప్రతి మాట, ప్రతి అక్షరం ఎంతో వోపికగా పదే పదే చూపించడం,
మీకు అర్థమయ్యేలా చేయడం నాకేమయినా సరదా అనుకుంటున్నావా!
అమెరికా గిమెరికా వెళ్లాలన్న సరదా నాకేమీ లేదు.
ఇక్కడ నుంచి ఎకాయెకి ఇండియాకు వాపసు వెడతాను.
ఇంకెక్కడికీ వెళ్లను. ఒకవేళ అమెరికా వెళితే అది నీ నిర్వాకమే.
ఛాన్జీ పేరు చెప్పి వెళ్లడమే. నాకేదో సరదా అని కాదు.
అమెరికా వెళ్లాలన్న తహతహ ఉండి కాదు. అసలు అటువంటి ఆలోచన
ఉంటేకదా. ఇలా సాగుతున్న మెహెరీశుని ఉరుములు, మెరుపులు
ఛాన్జీకి దడ పుట్టించాయి. 'ఎందుకు వచ్చానురా మెహెర్‌బాబాతో' అంటూ
గుండెలు అవిసేలా ఏడుస్తున్నాడు. ప్రభువు అదేమీ పట్టించుకోలేదు.
సరికదా బయటకు వెళ్లిపోయారు. దీనితో మరింత వెక్కి వెక్కి ఏడవసాగాడు
ఛాన్జీ. అలా ఎంతసేపు కన్నీళ్లు కారుస్తూ కూర్చొన్నాడో?
ప్రభువు దయామయుడు తిరిగి వచ్చాడు. దగ్గరకు తీసుకొని తల నిమిరాడు.
చెక్కిళ్లు తుడిచాడు. 'నేనెవరో తెలుసుగా' బాబా ప్రశ్నకు నోటమాట రాలేదు.
తలాడించాడు ఛాన్జీ. మరి నేను ఏ పనిచేసినా, దండించినా, కోప్పడినా,
వూరికినే చేయనని తెలీదా నీకు! నేనేపని చేసినా ఏదో అంతరార్థం
ఉంటుందని తెలీదా నీకు? మళ్లీ అడిగారు ప్రభువు. తలాడించాడు ఛాన్జీ.
తెలుసు బాబా! నువ్వు ఏ పనిని అకారణంగా చేయవు.
నన్ను కోప్పడ్డావు అంటే నా మంచి కోసమే చేస్తున్నారని తెలుసు.
కానీ బాబా! రోజూ మీరు దండిస్తుంటే భరించడం లేదూ!
ఏ రోజయినా ఎదురు చెప్పానా? ఈ వేళ నావల్ల కాలేదు బాబా ?
తట్టుకోలేక పోయాను. దయచూపించవయ్యా దీనదయాళో! అన్నాడు.
మెహెరీశుడు ఆ దీనుడిని అక్కున చేర్చుకొని ముద్దాడాడు.
నువ్వు అంటే నాకిష్టం అన్నారు. మొహం కడుక్కొని రా అన్నారు.
ఛాన్జీ చెప్పినట్లే చేశాడు. అతను మొహం కడుక్కొని రాగానే
ప్రభువు తువ్వాలుతో తుడిచారు. తల నిమిరారు. వెన్నముద్దలా కరిగి పాదాలపై
పడ్డాడు ఛాన్జీ. 'నన్ను క్షమించు ప్రభూ అని అర్థించాడు.
మెహెరీశుడు చిరునవ్వు నవ్వాడు. నా చల్లనిచూపు నీపై ఉంటుంది
ఎప్పుడూ అని అభయం పలికారు. అవతారుని వెంట ఉన్న ఛాన్జీ ప్రభృతులు
కారణజన్ములు. అందుకే యుగావతారుని పరీక్షలు భరించారు. తరించారు.
ధన్యజీవులై చరిత్రలో నిలిచారు.

**– సశేషం**

# జగత్ నారాయణ్



బ్రాహ్మణుల అఘాయిత్యాల గురించి ప్రస్తావనకు (1926) వచ్చినప్పుడు, ఉపాసనీ మహారాజ్ సన్నిధిలో బెనారస్ విశ్వేశ్వరాలయంలో జరిగిన ఒక సంఘటన గురించి బాబా తన మండలివారితో ఇలా అన్నారు. **ఈ సంఘటన 1919 నాటిది.** ''వారణాసిలోని విశ్వేశ్వరాలయం లోనికి బ్రాహ్మణులు తప్ప ఇతర కులాలవారిని అనుమతించేవారు కాదు. నేను మహారాజ్‌తో వున్నాను. బ్రాహ్మణ వేషధారణలో నేనూ ధోతి ధరించాను. ఉపాసనీ మహారాజ్ అక్కడున్న శ్రోత్రీయ బ్రాహ్మణులందరికి నన్ను పరిచయం చేశారు. **ఈతను ఈ విశ్వానికే ప్రభువు- "జగత్ నారాయణ్".** మీరందరూ ఈ యువకుని పాదాలకు నమస్కరించండి అని మహారాజ్ ఆదేశించారు. దాంతో వేదపండితు లందరూ క్యా కట్టారని, బాబా నవ్వుతూ ఆనాటి సంఘటన మండలివారితో గుర్తుచేసుకున్నారు. **రివైజ్డ్ లార్డ్‌మెహెర్ పేజి 717**

# శ్రీకుమార్ బాబాలో ఐక్యం



శ్రీ కె. హనుమంతరావు, ఎల్.ఐ.సి. గాంధీనగర్, హైదరాబాద్, గారి కుమారుడు శ్రీ కె. శ్రీకుమార్, 2021 జూలై 20న బాబాలో ఐక్యమయినట్లు స్థానిక బాబా ప్రేమికులు తెలిపారు. జూలై 31న వారింట్లో అవతారుని సత్సంగ్ కార్యక్రమం నిర్వహించి బాబా నామస్మరణ చేశారు. శ్రీకుమార్ ఒక నిశబ్ద బాబా ప్రేమికుడు. అవతారుని కార్యక్రమాలలో పాల్గొంటూ, బాబా నామస్మరణలో ఎక్కువగా గడిపేవాడు.

# మెహెర్‌బాబా పత్రిక

మెహెర్‌బాబా నామం ఎక్కువమంది పాఠకులకు అందజేసేందుకు వీలుగా మీ బంధు మిత్రులలో కనీసం ఒకరిద్దరినైనా ప్రోత్సహించి పత్రికకు వార్షిక లేదా జీవిత సభ్యత్వం చెల్లింపజేయండి. పత్రిక పదివేల సైన్యంతో సమానమని గమనించ గలరు. మరిన్ని వివరాలకు 99595-53218 సంప్రదించండి.

# మెహెరాబాద్‌కు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్

శ్రీకాకుళం నుండి అహ్మద్‌నగర్ దాకా నేరుగా వెళ్ళేందుకు వీలుగా ఒక సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఏర్పాటుచేయవల్సిందిగా కోరుతూ కేంద్ర రైల్వేశాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు కొత్తగా చేపట్టిన శ్రీ అశ్విని వైష్ణవ్ గారికి తమ వినతిపత్రాన్ని 2021 జూలై 28న మెహెర్‌బాబా ప్రేమికుల పక్షాన పంపినట్లు శ్రీ బి. క్రిష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మెహెరాబాద్ దాకా వెళ్ళాలనుకున్న తెలుగు రాష్ట్రాల బాబా ప్రేమికులకు ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల వారికి ప్రస్తుతం ఎన్నో ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని తమ లేఖలో వివరించినట్లు శ్రీ క్రిష్ణయ్య తెలిపారు. 1999 అక్టోబరు నుండి భారతీయ రైల్వేశాఖకు ఈ విషయమై అనేక విజ్ఞప్తులు తాము అందజేశామని, భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడి గారి దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్ళామని అన్నారు. కాగా 2018 జూలై 17న భారత ప్రధాని కార్యాలయం మా విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని తగిన చర్యలు నిమిత్తం జనరల్ మేనేజర్, ఆపరేషన్స్, ఈస్ట్ కోస్ట్ రైల్వేస్‌కి లేఖ రాసిందని అన్నారు. ఈ విషయమై బాబా ప్రేమికులందరూ సంబంధిత రైల్వే అధికారులను కలిసి సమిష్టిగా కృషిచేస్తే మన విజ్ఞప్తి ఫలప్రదం కాగలదని శ్రీ క్రిష్ణయ్య (9908210580) అంటున్నారు.



# నరసరావుపేట కేంద్రంలో

అవతారుని 26వ విగ్రహావిష్కరణ వార్షికోత్సవం 2021 ఆగస్టు 10 ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ స్థానిక బాబా సెంటర్లో ఘనంగా జరుపుకున్నట్లు శ్రీ వంకాయల అచ్యుతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వీడియో చిత్రీకరణచేసి ఆన్‌లైన్‌లో ప్రసారం చేసినట్లు తెలిపారు. శ్రీ నాగసరపు విజయకృష్ణ, శ్రీమతి కె. సత్యవతి దేవి, శ్రీ సిహెచ్ ప్రసాద్, తదితరులు అవతారుని సందేశాలపై ప్రసంగించారు. స్థానిక బాబా ప్రేమికులు బాబా భజన గీతాలు చక్కగా ఆలాపించారు. ముందుగా, శ్రీ వంకాయల అచ్యుతరావు నరసరావుపేట కేంద్ర స్థాపనలో విశేష కృషి చేసిన శ్రీ నాగసరపు రామచంద్రరావు, శ్రీ పెమ్మరాజు సుందర శివరావు తదితరుల సేవలను కొనియాడారు.

# మెహెరాబాద్ తెలుగు-గుజరాతీల సహవాస్

**1958 ఫిబ్రవరి 21 నుండి 26 వరకూ**

**(గత సంచిక తరువాయి)**

## శ్రీ మొసలికంటి తిరుమలరావు ఇలా అన్నారు

ఈ రోజు నా జీవితంలో చాలా ప్రత్యేకమైన రోజు. సాక్షాత్తూ ఈ యుగావతారుడైన మెహెర్‌బాబా నా ఎడల తన దివ్యకాంతిని వెదజల్లి, ఏమీ ఎరుగని నాలాంటి వాడిచేత, అవతారుడు స్వయంగా ఇంగ్లీషులో రాసిన భగద్వచనం వంటి సృష్టి రహస్యాలను తెలియజేసే గ్రంధాన్ని తెలుగులో అనువదించే అవకాశాన్ని నాకు ఇచ్చాడు. ఈ పుస్తక అనువాదం చేయడానికి నేను అనర్హుడనని అనుకున్నాను. 1955 మెహెరాబాద్‌లో జరిగిన సహవాస్‌లో నన్ను బాబా పిలిచి భగవద్వచనం అనువాదం చేయమని నన్ను ఆదేశించినప్పుడు నేనెంతో ఆనందించాను. అదే సమయంలో నాకు అప్పగించిన ఈ పనికి నేను న్యాయం చేయలేనేమోనని, క్షమించమని బాబాను వేడుకున్నాను. "నేను నీతోనే వున్నాను. నా సహాయం నీకు ఎల్లప్పుడూ లభిస్తుంది. నీకు అప్పగించిన పనిని చేపట్టు" అని బాబా నన్ను ఎంతగానో ప్రోత్సహించారు. నేను ఈ రోజు చెబుతున్నాను. నేను చేపట్టిన ఈ మహత్కార్యంలో బాబా నాకు ఎల్లడెలా తోడు నీడగా తన సహాయం అందించారని తెలియజేసు కుంటున్నాను. బాబా నా ఎడల చూపిన కృపకు ఆయనకు నేను సర్వదా కృతజ్ఞుడిగా వుంటాను. నేను నిరంతరం ఒక్కటే కోరుకుంటున్నాను. ఆయన ప్రేమ, దయ, కృప నా ఎడల ఈ జీవిత కాలంలోనే కాకుండా, రాబోయే జన్మల్లో కూడా వుండాలని, నేను ఆయనలో ఐక్యమయ్యే వరకూ బాబా కృప నా ఎడల వుండాలని కోరుకుంటున్నాను అని తన ప్రసంగం ముగించారు శ్రీ మొసలికంటి తిరుమలరావు. బాబా ఆయన వినయ విధేయతలను అభినందించారు. ఆ పిదప, యోగి శిద్ధానంద భారతి బాబా బర్త్ డే సందర్భంగా ఇంగ్లీషులో రాసిన పాటను సంగీత భరితంగా ఆలాపించాడు. ఉదయం 9.40 నిముషాల సమయంలో డాక్టర్ ధనపతిరావ్ నాయుడు ఆంధ్రా ప్రేమికులందరి తరపున అవతారుని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆంధ్రా ప్రేమికుల పక్షాన 1,416 రూపాయలను ప్రేమకానుకగా

బాబా పాదాల దగ్గర వుంచాడు. ఆ పిదప కోల్‌కత్తా, బీహార్, ఒరిస్సా, మరి ఇతర బాబా కేంద్రాలలోని ప్రేమికుల పక్షాన శ్రీ జియస్‌ఎన్ మూర్తి బాబాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ ధనపతిరావ్ నాయుడు ప్రసంగానికి గుజరాతీ అనువాదం శ్రీ బర్‌జోర్ మెహెతా చేశాడు. డాక్టర్ యం. ఆనందం, కేరళ సంక్షిప్త ప్రసంగం చేశారు. అనంతరం, శ్రీమతి ఇందుమతి దేశ్‌ముఖ్ మరాఠీలో ప్రసంగం చేశారు. చివరిగా, ఉదయం 10.10 సమయంలో మెహెరాబాద్‌లో అంతక్రితం వారం జరిగిన సహవాసీల తరఫున ధాకే ఫాల్కర్ క్లుప్తంగా ప్రసంగించారు. శ్రీ ధాకే మాట్లాడుతూ తనను తాను కంట్రోల్ చేసుకోలేక కన్నీరు పెట్టుకున్నాడు. దాంతో సహవాసీలలో కూడా చాలామంది కన్నీటి పర్యంతమయ్యారు. ఆ పిదప, అందరి మాదిరి ధాకే, ఆయన భార్య ఇద్దరూ కలిసి అవతారుడికి పూలమాల సమర్పించుకున్నారు. ఆ దరిమిలా, సమయం చాలా తక్కువగా వుంది కాబట్టి, ఇకపై ఉపన్యాసాలు వద్దని బాబా ఆదేశించారు. దర్శన కార్యక్రమం ప్రారంభించమన్నారు. ప్రతిఒక్కరూ వీలైనంత త్వరగా వచ్చి దర్శనం చేసుకుని లంచ్‌కి డైనింగ్ హాలుకు వెళ్ళాలని బాబా ఆదేశించారు. భోజనానంతరం సహవాస్ ప్రాంగణానికి రమ్మనమన్నారు. విచ్చేసిన మహిళా ప్రేమికులను ఒక్కొక్కరూ ముందుగా వచ్చి దర్శనం చేసుకోమని ప్రకటించారు. కాగా, గోదావరిమాయి అందరికంటే ముందుగా వచ్చి బాబా దర్శనం చేసుకున్నారు.బాబా మెడలో ఆమె పూలదండ వేసి, బాబా పాదాలకు నమస్కరించింది. బాబా ఆమెకు ప్రేమగా ఆలింగనమిచ్చారు. విచ్చేసిన సుమారు 200 మంది మహిళలు ఒక్కొక్కరుగా క్యూలో నిల్చుని అవతారుని దర్శనం చేసుకున్నారు. ప్రతి మహిళకు అవతారుని పాదప్రక్షాళనతో పునీతమైన చరణామృత జలాల్ని ఇచ్చారు. వారు ఆ నీటిని తమ నుదిటికి రాసుకుని పునీతులయ్యారు. ఎవరైతే బాబాకి ప్రేమకానుక ఇవ్వదల్చారో దాన్ని బాబా పాదాల ప్రక్కనే వున్న బాక్స్‌లో వేశారు. ఉదయం 11.05 కల్లా మహిళా ప్రేమికుల దర్శన కార్యక్రమం ముగిసింది. ఆ పిదప కొన్ని క్షణాలు సహవాస్ వేదిక నుండి బాబా తన కాబిన్‌కు వెళ్ళారు. సుమారు 30 నిముషాల తర్వాత తిరిగి వచ్చిన బాబా సుమారు 600 మంది పురుష ప్రేమికులకు ఆలింగన దర్శన భాగ్యం కల్పించారు. ఆ రోజున స్థానిక అహ్మద్‌నగర్ ప్రేమికులు కూడా బాబాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసేందుకై వచ్చారు. అమెరికా నుండి వచ్చిన ఇద్దరు సూఫీ మతస్తులు శ్రీయుతులు నెడ్, డొరొథియా ఫుటే, బాబా ప్రేమికుడైన సరోష్ వెంట వచ్చి బాబా దర్శనం చేసుకున్నారు. ఆ ఇద్దరు సూఫీలు బాబాను కలిసినప్పుడు తాము వారం రోజులు క్రితమే బాబా దర్శనార్థం ఇండియా వచ్చామని, కానీ ఆ అవకాశం చిక్కలేదని చెప్పారు. బాబావారి ఆదేశాల మేరకు

ఆర్నవాజ్ వారిని ముంబాయిలో కలుసుకుంది. ఆ పిదప వారు ఆగ్రాలోని తాజ్‌మహల్ చూడాలని ఢిల్లీ వెళ్ళారు. వారు అక్కడ వుండగానే ఫిబ్రవరి 24 సాయంత్రానికల్లా అహ్మద్‌నగర్‌కు రమ్మనమని, ఆ మర్నాడు బాబావారి పుట్టినరోజు వేడుకలలో పాల్గొనమని బాబా నుండి టెలిగ్రాం అందుకున్నారు. అదేరోజు సాయంత్రం వారు అహ్మద్‌నగర్ వదిలి వెళ్ళిపోవాలని టెలిగ్రాంలో సూచించారు. బాబా వారికి ఎలాంటి ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇవ్వరని, వారి ప్రశ్నలకు జవాబులు ఇవ్వరని పేర్కొన్నారు. కాగా వారు ఢిల్లీ నుండి ముంబాయికి వచ్చి, అదేరోజు ముంబాయి నుండి కారులో అహ్మద్‌నగర్‌కు వచ్చారు. వాళ్ళ ట్రావెల్ ఏజెంటు వారితో మాట్లాడుతూ, మీరు వెళ్ళాల్సింది అహ్మద్‌నగర్‌కేనా? అని అనుమానంగా ప్రశ్నించాడు. ఎందుకంటే అహ్మదాబాద్‌కి ఎవరైనా వెడతారుకాని, అహ్మద్‌నగర్‌కి ఎవరూ వెళ్ళరన్నాడతను. మేం వెళ్ళాల్సింది అహ్మద్‌నగర్‌కే అని స్పష్టం చేశారట ఈ ఇద్దరు సూఫీలు. ఈ సందర్భంగా స్కాట్‌లాండ్‌లో అంతక్రితం బాబాని దర్శించుకున్నవారు కూడా బాబా బర్త్‌డే కోసం మెహెరాబాద్‌కి వచ్చారు. బాబా బర్త్‌డే సందర్భంగా ఆయన పూలహారాలతో నిండిపోయారు. ప్రేమికులు చాలా మంది ఎన్నోరకాల బహుమతులు పండ్లు, స్వీట్లు, పెర్ఫ్యూమ్స్, సిల్క్ దుస్తులు, ఇలా పలురకాల గిఫ్టులు అందజేశారు. బాబా వాటినన్నింటినీ తన చేతిలో తాకి తిరిగి వారికి తమ బహుమతిగా అందజేశారు. కొందరు బాబా ఫోటోలను ఇచ్చారు. బాబా వాటిని తీసుకుని తన నుదిటన తాకించి ఆశీర్వదించి తిరిగి వాటిని తెచ్చిన వారికి ఇచ్చివేశారు. భజన కీర్తనల ఆలాపన కొనసాగుతూనే వుంది సహవాస్ ప్రాంగణంలో. పురుష ప్రేమికులు క్యూలో అవతారుడి దర్శనం చేసుకుంటుంటే, శ్రీ కుటుంబ శాస్త్రి గారు మైకులో ఈ విధంగా అనౌన్స్ చేశారు. ఏమనంటే, ఆకివీడు నుండి వచ్చిన శ్రీ జూపూడి సుబ్బన్న గారు ఇవ్వదల్చిన రెండు వేల రూపాయల విరాళాన్ని తీసుకోవడానికి బాబా అనుమతించారు అని ప్రకటించారు. సహవాస్ ముగిశాక మెహెరాబాద్ నుండి విజయవాడకు ఏర్పాటు వేసిన ప్రత్యేక రైలు నిర్వహణలో కొంత లోటు బడ్జెట్ ఏర్పడింది. ఐతే, ఈ లోటులో శ్రీ సుబ్బన్న తన వంతుగా రెండు వేల రూపాయలు విరాళంగా ఇస్తానని బాబాతో అన్నాడు. తొలుత బాబా అందుకు అంగీకరించలేదు. నీవు ఇవ్వదల్చిన విరాళంతో మీ స్వగ్రామంలో బాబా కార్యక్రమాలు చేపట్టమని సూచించారు. శ్రీ సుబ్బన్న మాత్రం నాలో వున్న మెహెరుడే ఈ విరాళం చెల్లిస్తున్నాడు. తమ స్వగ్రామంలో బాబా కార్యక్రమాలకు వేరే విధంగా తప్పక ఖర్చు చేస్తానని, దయచేసి తాను ఇవ్వదల్చిన నగదు స్వీకరించవల్సిందిగా బాబా అనుమతి కోరాడు. అలా శ్రీ సుబ్బన్న గారి విరాళాన్ని బాబా అంగీకరించారు. ఆ తర్వాత శ్రీ సుబ్బన్న గార్ని వేదికపైకి వచ్చి

# ఆదర్శం కావాలి!!

## మెహెరాబాద్ సహవాస్‌లో బాబా సమక్షంలో ఇలా జరిగింది.

1958 ఫిబ్రవరిలో 14 –26 వరకూ మెహెరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రాంతీయ సహవాస్‌లో 750 మంది ప్రేమికులు పాల్గొన్నారు. తెలుగువారు కూడా 200 మందికి పైగా హాజరయ్యారు. ఆనాడు సహవాస్‌కు హాజరయినవారి నుండి తలకు రూ 30/– చొప్పున భోజన, వసతి కోసం వసూలు చేశారు. బాబా తన ప్రేమికులందరికీ చక్కని భోజన, వసతి సౌకర్యం ఏర్పాటు చేశారు. తెలుగువారికి ఇష్టమైన వంటకాలు ప్రత్యేకంగా చేయించారు. ఇందుకైన ఖర్చుని ఏరోజుకారోజు లెఖ్క రాయించారు. చివరాఖరుగా ఆ వివరాలు ఇలా వున్నాయని ప్రేమికులందరికీ సర్క్యులర్ ద్వారా తెలియజేశారు.

**1. జమ అయిన మొత్తం నగదు రూ. 46,830/–**

**2. మొత్తం ఖర్చు రూ. 45,870/–**

**3. మిగిలిన నగదు రూ. 960/– అని లెఖ్క చెప్పారు.** మిగిలిన నగదుని హాజరైన ఆయా బాబా కేంద్ర కార్యదర్శి పేరిట ఒకొక్కరికి రూ 80/–చొప్పున బాబా కార్యదర్శి శ్రీ ఆది కె ఇరాని మనీఆర్డరు పంపారు. ఇది అక్షరాల జరిగిన వాస్తవం. ఆనాడు ఈ సహవాస్‌కి హాజరైన బాబా ప్రేమికుడు శ్రీ అమియకుమార్ హజ్రా **"బాబాతో తన అనుభవాల"** శీర్షికతో రాసిన గ్రంధంలో ఈ విషయాలను ఉటంకించారు. దీనివల్ల మనకేం అర్ధమౌతుందంటే...???

తనని పరిచయం చేసుకోమన్నారు బాబా. బాబా దర్శన కార్యక్రమం కొనసాగుతోంది. బాబాని ఆలింగనం చేసుకోవద్దని మైకులో అనౌన్స్ చేశారు. దాంతో కొందరు బాబావారి చేతిని ముద్దాడుతున్నారు. మరికొందరు కన్నీటిపర్యంతమౌతున్నారు. ఇలా పలు విధాల తమ కళ్ళెదుట వున్న భగవంతుని దర్శనంతో మైమరచిపోతున్నారు. బాబా ప్రతిఒక్కరిని సున్నితంగా తన చేతులతో సుతారంగా తాకుతున్నారు. ప్రేమగా బుగ్గలు నిమిరారు. కొందరితో జోక్స్, కరచాలనం చేశారు. ప్రేమికులు ఆలాపిస్తున్న భజన గీతాలను ఆలకిస్తున్నారు. కొంతమంది ప్రేమికులు బాబా పాదప్రక్షాళన జలాలను, తమ ఇళ్ళకు తీసుకెళ్ళడానికై బాటిల్స్‌లో నింపుకునే పనిలో బిజీగా వున్నారు. ఆంధ్రా నుండి వచ్చిన ఒక ప్రేమికుడు, బాబా నీవు గుజరాత్ రాష్ట్రంతో ఎక్కువ సన్నిహితంగా వున్నావు కాబట్టి, నాకు వచ్చే జన్మలో గుజరాత్‌లో జన్మించాలనుకుంటున్నానన్నాడు. ఇదే కారణంతో కొందరు గుజరాతీయులు ఆంధ్రాలో జన్మించాలనుకుంటున్నారని బాబా వెంటనే స్పందించారు. సహవాస్

వేదికపైనే ఈ రోజు రాత్రి 8.30 నుండి 10.30 వరకూ శ్రీ బాలగోపాల భాస్కరరాజు బృందంవారి నూరవ బుర్రకథ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఏరుచ్ అనౌన్స్‌మెంటు చేశాడు. బాబా భౌతికంగా ఈ కార్యక్రమానికి హాజరుకాకున్నా, బాబా మన మధ్యనే వున్న భావన ప్రతివారికి తప్పక కలుగుతుందని ఏరుచ్ ప్రకటించాడు. మధ్యాహ్నం 2 గంటలకల్లా బాబా దర్శన కార్యక్రమం ముగిసింది. ఆ దరిమిలా సహవాసీలందరూ భోజనానికి వెళ్ళగా బాబా తన కేబిన్‌లో కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నారు. తిరిగి మధ్యాహ్నం 3.15 నుండి ఆరంగావ్, తదితర ప్రాంతాలనుండి వచ్చిన స్థానిక ప్రజానీకానికి బాబా దర్శన కార్యక్రమ సన్నాహాలు ప్రారంభించారు. ఆరంగావ్, చుట్టుప్రక్కల గ్రామాల నుండి ప్రజలు తండోపతండాలుగా బాబా దర్శనం కోసం కాలినడకన వచ్చారు. వీరందరిలో స్త్రీ, పురుషులకు ప్రత్యేక క్యూలలో బాబా దర్శనం చేసుకున్నారు. త్వరగా దర్శనం చేసుకుని ఇతరులకు అవకాశం కల్పించమని ధాకే ఫాల్కర్ మరాఠీలో అనౌన్స్‌మెంటు చేశాడు. తల్లులు తమతో తీసుకొచ్చిన పసిపిల్లలను బాబా పాదాలపై వుంచవద్దని ఆయన మైకులో ప్రకటించాడు. స్థానిక మహిళలు పెద్దసంఖ్యలో తరలిరావడంతో ధాకే గారి భార్య బాబాకు కుడి ప్రక్కన నిలబడి, అందరికీ ప్రసాదంగా లడ్డూలు పంచిపెట్టింది. అలాగే పురుషులందరికీ యశ్వంతరావ్ (సాకోరి ఆశ్రమం నుండి వచ్చాడాయన) లడ్డూలను బాబా ప్రసాదంగా అందజేశాడు. సుమారు ఐదు వేల మంది ఆ రోజు అవతారుని దర్శనం చేసుకున్నారు. ప్రతి ఒక్కరికి రెండు లడ్డూల చొప్పున బాబా ప్రసాదంగా ఇచ్చారు. పిల్లలకయితే ఒక లడ్డూ చొప్పున బాబా ప్రసాదం పంపిణీ చేశారు. బారాకోటు అనే ఒక మస్తులాంటి వ్యక్తి వస్తే, ఆతనికి బాబా రెండు లడ్డూలు తన ప్రసాదంగా ఇచ్చారు. ఆతను తనకు మరో లడ్డూ కావాలన్నాడు. బాబా మరో లడ్డూని ఆతని చేతిలో పెట్టారు. ఇంకా మరొకటి కావాలన్నాడు. అలాగే అన్నాడు అవతారుడు. ఆ మాదిరిగా ఏడు లడ్డూలు తీసుకుని అక్కడ్నుంచి ముందుకు వెళ్ళాడు బారాకోటు....!!

**-సశేషం**

## ముగియనున్న సీరియల్

**మెహెరాబాద్‌లో 1958 ఫిబ్రవరిలో ఏర్పాటు చేసిన సహవాస్ గురించి 2019 జనవరి నుండి ధారావాహిక సీరియల్‌గా మెహెర్‌బాబా పత్రికలో ప్రచురిస్తున్నాం. కాగా, ఈ సీరియల్ 2021 అక్టోబరుతో ముగియనుంది.** భిన్న భాషా ప్రాంతీయులు మెహెరాబాద్ పూదోటలో చక్కగా విహరించారు. వీరందరూ పరబ్రహ్మ, పరమాత్మ, దేవ దేవుడైన అవతారుని సన్నిధిలో ఓలలాడారు. సహవాసీలందరూ ధన్యులు.
ఈ సీరియల్‌పై మీ అభిప్రాయాన్ని తెలియజేయగలరు.

# థాంక్స్ ?



**నేను** ఫలానా వెంకటేశ్వరరావు, రాజారావు నాయుడు, ఇంకా చాలామందిని బాబా పరిధిలోకి తీసుకొచ్చాను. నేనే వారందరినీ బాబాకు పరిచయం చేశాను. నేడు వాళ్ళందరూ నాకంటే మిన్నగా బాబా ప్రేమికులయ్యారు. నిజం చెప్పాలంటే, ఈనాడు వాళ్ళు నన్ను మరిచిపోయారని, నాకు కనీసం థాంక్స్ కూడా చెప్పలేదని, నేను కనుక వారికి బాబాని పరిచయం చేయకుండా వుంటేనో? అని ప్రశ్నిస్తూ, కొందరు వాపోతుంటారు. ఇలాంటివారు మీకెప్పుడైనా తారసపడ్డారా? ఐతే, రియల్ ట్రెజర్ గ్రంథ రచయిత రుస్తుం ఫలహాటి స్వగతం ఒకసారి పరిశీలించండి!!

మెహెరాజాద్‌లో మండలి సభ్యుడైన ఏరుచ్ **"నీవు బాబా పరిధిలోకి ఎలా వచ్చావ్** "? అని రుస్తుంని ప్రశ్నించాడు. రుస్తుంజీ ఇచ్చిన జవాబు ద్వారా పై ప్రశ్నలకు కొంతమేర జవాబు లభిస్తుంది. ఇకపై రుస్తుం ఫలహాటి మాటల్లోనే దయచేసి పరిశీలించండి.

*****

మొదట్లో నేను నాస్తిక వాదిని. ఇంజనీరింగ్ చదువుకునే రోజుల్లో నేను దాదా చాన్జీ అనే స్నేహితుడి ఇంటికి తరచు వెళ్తుండే వాడిని.

ఆతని దగ్గర నుండి నాకు అవసరమైన పుస్తకాలు తీసుకుని, అవి చదవడం పూర్తయ్యాక తిరిగి ఇచ్చేసేవాడిని. అలా వారింటికి వెళ్ళినప్పుడల్లా వాళ్ళ అమ్మ గారు, ఆమె పేరు హవోవీ, మెహెర్‌బాబాకు సంబంధించిన ఫోటోలు, లాకెట్‌లు నా చేతిలో పెట్టి, "ఇదిగో బాబాను ఇస్తున్నాను. నీతోపాటు తీసుకువెళ్ళు, బాబా నీ సమస్యలన్నిటిని పరిష్కరిస్తారని చెప్పేది. ఆమె గొప్ప బాబా ప్రేమికురాలు. బాబా ఫోటో చూడగానే, హతవిధీ!! ఇప్పటికే చాలామంది బాబాలు ఉన్నారు. ఈయన మరో క్రొత్త బాబా అనుకున్నాను. హవోవి ఇచ్చిన బాబా పుస్తకాల మీదా, ఫోటోలకేసి కనీసం చూడ్డానికి కూడా ఇష్టపడేవాడిని కాదు.

దేవుడు లేడని గట్టిగా నమ్మేవాడిని. దీనిమీద అనర్గళంగా ఎన్న గంటలయినా వాదించే నేను. హవోవీ మీద వున్న గౌరవంతో ఆమె ఏ పుస్తకం ఇచ్చినా, బాబా లాకెట్ ఇచ్చినా మారుమాట్లాడకుండా తీసుకునేవాడిని.

ఆమె ఏదైనా ఇస్తుంటే నాకొద్దని ఎదురు చెప్పలేకపోయేవాడిని.
ఆ పిదప ఆమె ఇచ్చిన పుస్తకాలలో పేజీలను తిరగేస్తుంటే,
బాబా చెప్పిన సందేశాలు ఆసక్తికరంగా వున్నాయనిపించింది.
దాంతో బాబా పుస్తకాలను బైటకు విసిరేద్దామనుకున్న వాటిని
తిరిగి చదవటం మొదలుపెట్టాను. అలా మొదలయింది బాబా దగ్గరకు నా ప్రయాణం అని రుస్తుం తన గురించి క్లుప్తంగా చెప్పడం ముగించాడు. ఆ పిదప, ఏరుచ్ మెహెరాజాద్‌లోని మండలి హాలంతా కలియచూసి ఇలా అన్నాడు.

**హవోవి మెహెర్‌బాబాను రుస్తుంకి పరిచయం చేసి ఉండకపోతే,**
**రుస్తుం ఏమై ఉండేవాడు?అని నవ్వుతూ ప్రశ్నించాడు.**

ఏమయి ఉండేది కాదు. ఏమీకాదు.
రుస్తుం ఇక్కడే కూర్చుని ఉండేవాడు.
బాబానే రుస్తుంని ఇక్కడకు తీసుకువచ్చారు.
హవోవి కాదు. హవోవి ఒక మాధ్యమం. ఒక పనిముట్టులాంటిది.
నువ్వు కృతజ్ఞత తెలుపుకోవలసి వస్తే ముందుగా మెహెర్‌బాబాకు మాత్రమే చెప్పుకోవాల్సివస్తుంది. నీ జీవితంలో జరిగే ప్రతిచిన్న విషయానికి దేవదేవుడైన మెహెర్‌బాబాయే కారణం. మీకెవరైనా సహాయం చేస్తే మొట్టమొదట భగవంతుని కృపకు కృతజ్ఞతలు చెప్పుకోవాలని ఏరుచ్ అన్నాడు. నీకు సహాయం చేసిన వ్యక్తి, అతను కేవలం బాబా ఉపయోగించుకున్న ఒక మాధ్యమం లాంటివాడు. అయితే, సాధారణంగా చాలామంది ఎవరైతే మెహెర్‌బాబాను మీకు పరిచయం చేస్తారో వారికి ముందుగా కృతజ్ఞతలు చెప్తుంటారు. ఫలానా వారి దయవల్ల నేను బాబాను దర్శించుకున్నాను. బాబా పరిధిలోకి రాగలిగానని చెబుతుంటారు.
ఇది ఎలాంటిదంటే, "సృష్టికర్తను మరచిపోయి, సృష్టికి నమస్కరిస్తున్నట్లని" అన్నాడు ఏరుచ్. ఇది మాయ యొక్క ప్రభావం సుమీ! అన్నాడు ఏరుచ్.

**బాబాను పరిచయం చేసిన వ్యక్తికి ప్రాధాన్యత లేదా? అని సభికులలో ఒకరు**
ఏరుచ్‌ని అడిగితే అందుకు ఆయన ఇలా జవాబిచ్చాడు.
పోస్టుమాన్ మీకు పదివేల రూపాయిల మనియార్డర్ తెచ్చి ఇచ్చాడు.
నువ్వు పోస్టుమాన్‌కు కృతజ్ఞతలు చెప్తావా? లేక
మనియార్డరు పంపించిన వ్యక్తికి తెలుపుతావా? అని ఎదురు ప్రశ్న వేశాడు ఏరుచ్.
ఐతే, నీకిష్టమైతే నీవు ఇద్దరికీ కృతజ్ఞతలు తెలుపుకో.
కానీ, మొదట కృతజ్ఞత చెప్పాల్సింది మనీ ఆర్డరు పంపిన ఆసామికి మాత్రమే కదా అని, ముగించాడు ఏరుచ్.

****

# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్వర్దిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా!
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట నున్నావు.

మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమున గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకాలలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,
అనంత జ్ఞానివి,

త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య, జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోత్తముడవు,
నీవు ప్రభుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
పరమాత్మవు
అల్లాహ్,
ఇలాహీ,
యజ్దాన్,
అహురమజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.

# పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మ - పరమాత్మా**
**యా - యాజ్‌దాన్**
**లా ఇలాహ్ ఇల్లిల్లాహ్**
**ఓ గాడ్ ఫాదర్ ఇన్ హెవెన్**
**ప**రమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము, అధర్మము,
అపవిత్రమును అగు
మా ప్రతి తలంపునకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని, ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకును
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకును,
సమస్త కపటవర్తనమునకును,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకును,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చునట్టి
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసినట్లు
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని, మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలులమగుచున్న
మమ్ములనందరిని క్షమింప
వేడుకొనుచున్నాము.

# మండలి ప్రార్థన

ప్రియ దైవమా!

నిన్ను అధికాధికముగా ప్రేమించునట్లును, ఇంకను అధికముగా నీతో ఐక్యమగునంతటి అర్హతగల వారమగునంతవరకును నిన్నింకను అధికముగ ప్రేమించునటుల మాకందరకు సహాయము చేయుము. మరియు బాబా కొంగును చిట్టచివరి వరకు దృఢముగా పట్టుకొని ఉండుటకై మాకందరకు సహాయము చేయుము.

# జీవిత సభ్యత్వం

**2021 ఆగస్టు నెలలలో పంపిన వారి వివరాలు**

| నెం. | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|
| 1. | శ్రీమతి శ్రీలక్ష్మీ శంకర్, కొట్టివాకం, చెన్నై | రూ 1000/- |
| 2. | శ్రీ నోరి ప్రసన్న కుమార్, హైదరాబాద్ | రూ. 1000/- |

**మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/-. ఆన్‌లైన్‌లో పంపగోరువారు**
శ్రీమతి శారద, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సైనిక్‌పురి బ్రాంచి, సికింద్రాబాద్.
**SB A/C NO: 173201000029152, IFSC CODE: IOBA 0001732.**

**మెహెర్‌బాబా పత్రిక వార్షిక సభ్యత్వం రూ. 100/-. ఆన్‌లైన్‌లో పంపగోరువారు**
శ్రీమతి శారద, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సైనిక్‌పురి బ్రాంచి, సికింద్రాబాద్.
**SB A/C NO: 173201000027973, IFSC CODE: IOBA 0001732.**

సభ్యత్వం పోస్టులో మనీ ఆర్డర్, బ్యాంకు చెక్కు, లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపగోరువారు ఈ క్రింది పోస్టలు అడ్రస్సుకు పంపవల్సింది.

**మా అడ్రస్:**

**ఎడిటర్, మెహెర్‌బాబా,**
**గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్,**
యాప్రాల్, ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్ కాలనీ పోస్టు,
సికింద్రాబాద్-500087. **ఫోన్: 99595-53218.**
**email: malladisukku@gmail.com**

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad. **Editor: D. Nirmaladevi**

**RNI No. APTEL/2002/7310, Postal Concession: HSE/789/2020-2022 Dt.20-01-2020, Date of Publication 20h of every month, Posted at Patrika Channel on 25 / 26th every month.**